నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం నవంబర్ 23, 2024

టీఆర్‌యూఎస్ ఆవిర్భావం

నవతెలంగాణ -నర్సంపేట

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమితి (టీఆర్యూఎస్) ఆవిర్భావం చేసినట్లు తెలంగాణ ఉద్యమకారులు ప్రకటించారు. శుక్రవారం డివిజన్‌లోని మండలాల ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. సంఘం నాయకులు మచ్చిక నర్సయ్య మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో పని చేసి నష్ట పోయినా ఉద్యమ కారులు అందరికి అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు మేనిఫెస్టో ప్రకారంగా ఇచ్చిన హామీలను అమలు చేయడానికి (టీఆర్యూఎస్) నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. త్వరలో గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసుకుంటామన్నారు నర్సంపేట ప్రారంభించిన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించబడి హక్కుల కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ సంఘం ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయత్వములో పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మచ్చిక నర్సయ్య గౌడ్, దార్ల రమాదేవి, బైరి తిరుపతిరెడ్డి, గుండెకారి రంగారావు, కుంచారపు వెంకటరెడ్డి, గాదే భద్రయ్య, గాదే జనార్దన్ రెడ్డి, అప్పాల సుదర్శన్, డ్యాగల శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, తనుగుల సుధాకర్, కొర్ర గవర్ సింగ్, పెండ్యాల యాదగిరి, జమండ్ల చంద్రమౌళి, బానోత్ కిషన్ నాయక్, పల్నాటి సాంబయ్య, దొంగల సురేష్ వల్లెపు శ్రీనివాస్, అరు మండలాల ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బాలాజీ టెక్నో స్కూల్‌లో ట్రీ ప్లానిటేషన్

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్‌సీసీడే సందర్భంగా మండలంలోని లక్నెపల్లి బాలాజీ టెక్నో స్కూల్‌లో శుక్రవారం ఎన్ సీసీ కాడెట్స్ చే ట్రీ ప్లానిటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మొక్కలు నాటిన కాడెట్స్‌ని అభినందించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని, ప్రతి ఒక్క భారత పౌరుడు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. థర్డ్ ఆఫీసర్ ఎండీ. రియాజుద్దీన్, ఎన్.సి.సి. క్యాడెట్స్ పాల్గొన్నారు.



మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

మనస్థాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మూడు తండాలో చోటుచేసుకుంది. మూడు తండా గ్రామంలోని బాడువ తండాకు చెందిన భూక్య సుమన్(21) వివాహ, కుటుంబ సమస్యల కారణంగా ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. మృతుడి తండ్రి చంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

జాయతీ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మధువర్ష

నవతెలంగాణ-వరంగల్

గిర్మాజిపేట కొత్తవాడకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని మధు వర్ష రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయింది ఎంపిక అయిన విద్యార్థిని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అరుణ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి నాగమణి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం ఎం.భూపాల్, పి.బుచ్చిరెడ్డి, డి.రవి ఎం.డి.అఫ్సర్ సంపత్ కుమార్, ఎస్.రమాదేవి, జే.రాజు, జ్యోతి, కృష్ణ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు అండగా 'ఎస్‌ఆర్‌ఆర్'

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఈర్ల కొమురమ్మ, పెర్కవేడు గ్రామానికి చెందిన గాయి సమ్మక్క, కంచర్ల రవీందర్, దూరిశెట్టి పెద్ద మల్లయ్య, మోరిపిరాల గ్రామానికి చెందిన రాయరపు లచయ్య, కాట్రపల్లి గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మమ్మ, కేశవపురం, తిరుమలాయపల్లి గ్రామాలకు చెందిన వారు ఇటీవల మరణించగా శుక్రవారం బాధ్యత కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం తమ యొక్క బాధ్యత అని వ్యాఖ్యానించారు. కుటుంబ పెద్దగా ఉన్నవారు ఆకాల మరణం చెందడం బాధాకరం అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండదండలతో మండలంలోని ప్రతి కుటుంబానికి పెద్దదిక్కుగా నిలుస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు పారుపల్లి సుధాకర్‌రెడ్డి, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, చిన్నాల రాజబాబు, కోలా సంపత్, ఎల్లస్వామి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఒత్తిళ్ల మధ్య బర్త్,డెత్ సెక్షన్ సిబ్బంది విధులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి లోని కాశీబుగ్గ సర్కిల్ లో బర్త్ డెత్ సర్టిఫికెట్ విభాగంలో ఒత్తిళ్ల మధ్యలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. డెత్ బర్త్ విభాగంకు డెత్ బర్త్ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకో వడానికి నిత్యం వస్తూ ఉంటారు. అదే సెక్షన్‌కు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించే బాధ్యత అప్పగించారు. 2019 కంటే ముందు బర్త్ సర్టిఫికెట్స్ తీసుకొని వారి పాత రికార్డులను వెతకవలసిన బాధ్యత కూడా అప్పజెప్పడం వల్ల దరఖాస్తుదారులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆ విభాగంలో బారులు తీరుతున్నారు. గతంలో ఉన్న ఒక ఉద్యోగిని అక్కడినుండి వేరే చోటికి బదిలీ చేయడం వల్ల సదర్ సెక్షన్ లో సిబ్బంది కొరత ఏర్పడింది. అందువల్ల సరిపడా సిబ్బంది లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని దరఖాస్తుదారులు నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. కనీసం అటెండర్ ను కూడా పూర్తి కాలం వరకు ఉండని దుస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి బర్త్ డెత్ సెక్షన్‌లో సరిపడా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అనుకున్న వారు లేకపోలేదు.



ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తహశీల్దార్ టి వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

18ఏండ్లు పై బడిన యువతీ యువకులు అందరూ ఓటరు నమోదు, సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ టి వెంకటస్వామి తెలిపారు.నేడు,రేపు మండల పరిధిలోని అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు, సవరణల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులు ఫారం 6, 7, 8 దరఖాస్తులతో అందుబాటులో ఉంటారని తెలిపారు. 1-1-2025 రోజు వరకు 18 సం.ల వయసు పూర్తయిన యువతీ, యువకులు కొత్తగా ఓటర్ నమోదుకు ఫారం-6, ఇప్పటికే ఓటర్ కార్డు ఉన్నవారికి ఏమైనా సవరణలు ఉన్నచో ఫారం-8, ఓటర్ జాబితా నుండి పేరు తొలంగించుటకు ఫారం-7 దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. అర్హులైన యువతీ,యువకులు మరియు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు.



అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ ప్రగతి, ముఖ్య మంత్రి హామీ నిధులు (సి ఎంఎ), జీ ఓ.65 జనరల్ ఫండ్ తదితర పథకాల క్రింద కొనసాగుతున్న అభివద్ధి పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల మంజూరు చేయడం జరిగిన నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆ పనులలో వేగం పెంచి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు శ్రీనివాస్, సంతోష్ బాబు, డిఈ శ్యాంమోహన్, ఏఈ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు తీర్పుతో 'కడియం'కు ఊరట


బీఆర్‌ఎస్‌కు శృంగభంగం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ నేతలు వేసిన కేసుపై హైకోర్టు డివిజన్‌బెంచ్ తీర్పు మేరకు స్పీకర్‌దే తుది నిర్ణయమని ప్రకటించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఊరట లభించినట్టయ్యింది. శాసనసభ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా తన కూతురు డాక్టర్ కడియం కావ్యకు పార్టీ టికెట్‌ను బిఆర్ఎస్ ప్రకటించాక ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై బిఆర్ఎస్ నేతలు 'కడియం'పై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ లోకసభ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కడియం కావ్య భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.వి. వివేకానంద హైకోర్టునాశ్రయించారు. తొలుత హైకోర్టు సింగిల్ జడ్జీ స్పీకర్ అనర్హతపై నిర్దిష్ట సమయంలో నిర్ణయం తీసుకోవాలని తీర్పునిచ్చారు. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తథ్యమన్న ప్రచారాన్ని బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ కార్యదర్శి సింగిల్ జడ్జీ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేశారు. హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ చేసి శుక్రవారం తీర్పునిచ్చింది. సింగిల్ జడ్జీ తీర్పును కొట్టి వేస్తూ పార్టీ ఫిరాయింపుల చట్టం మేరకు తుది నిర్ణయం తీసుకోవాలని, ఐదేళ్ల గడువును దృష్టిలో వుంచుకొని నిర్ణయం తీసుకోవాలని, తుది నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని తేల్చింది. దీంతో ఇప్పటి వరకు వున్న అయోమయానికి తెరపడ్డట్టయ్యింది.

బిఆర్ఎస్‌కు శృంగభంగం

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని, ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయమని, 'స్టేషన్'లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రాజయ్యదే గెలుపని మాజీ సీఎం కేసీఆర్ నుండి రాజయ్య వరకు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. బిఆర్ఎస్‌కు హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఆశనిపాతంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఉప ఎన్నిక తథ్యమని బిఆర్ఎస్ నేత డాక్టర్ టి. రాజయ్య ప్రచారం చేస్తూ వచ్చారు. శుక్రవారం హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు బిఆర్ఎస్ నేతలకు షాక్‌నిచ్చినట్టయ్యింది.



వ్యక్తిగత విమర్శలతో హల్చల్..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బిఆర్ఎస్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య వ్యక్తిగత విమర్శలు చేస్తూ హల్చల్ సృష్టించారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో గత వారం రోజులుగా ఇద్దరు నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడిచాయి. 'కడియం' పెద్ద అవినీతిపరుడని, ఆయన అవినీతి చిట్టా విప్పుతానని డాక్టర్ రాజయ్య ప్రకటించారు. ఈ క్రమంలో నా అవినీతిని నిరూపిస్తే రాజకీయాల నుండి వైదొలుగుతానని, నీ దళితబంధు అవినీతిని నేను ఆధారాలతో నిరూపిస్తానని నీవు రాజకీయాల నుండి వైదొలగాలని, ఇందుకు స్పందించాలని కడియం శ్రీహరి ప్రకటించారు. దీంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వీరిద్దరి సవాళ్లు, ప్రతిసవాళ్లు చర్చనీయాంశంగా మారాయి. ఎట్టకేలకు హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు రావడం, సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేయడంతో ఉప ఎన్నికల అంశానికి తెరపడ్డట్టయ్యింది.

ఇద్దరి మధ్య కోల్డ్ వార్..

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యల మధ్య గత కొన్ని దశాబ్దాలుగా కోల్డ్ వార్ నడుస్తుంది. ఒకరు ఒక పార్టీలో వుంటే మరొకరు మరో పార్టీలో వుండి ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీపడేవారు. వీరిద్దరూ బిఆర్ఎస్‌లో కొన్నేళ్లుండడం, ఎమ్మెల్యేగా రాజయ్య వుంటే, ఎంపిగా కడియం వుండడం జరిగింది. ఆకస్మికంగా ఉపముఖ్యమంత్రిగా వున్న డాక్టర్ రాజయ్యను సీఎం కేసీఆర్ బర్తరఫ్ చేసి, ఆయన స్థానంలో కడియం శ్రీహరిని ఉప ముఖ్యమంత్రి చేయడం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. నాటి నుండి వీరిద్దరి మధ్య వ్యక్తిగత వివాదాలు మొదలయ్యాయి. తన డిప్యూటీ సిఎం పదవి పోవడానికి కారకుడు 'కడియం' అని డాక్టర్ రాజయ్య భావించిన నేపథ్యంలో 'కడియం'పై తీవ్ర ఆరోపణలు చేశారు. 'కడియం' ఎన్‌కౌంటర్లు చేయించాడని, ఎంతో మందిని చంపించాడని, ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో ఆస్తులు కూడపెట్టాడని, త్వరలో వాటిని నిరూపిస్తానని ప్రకటించడం ప్రకంపనలు సృష్టించాయి. దీంతో కడియం శ్రీహరి సైతం 'తాటికొండ'కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తన ప్రవర్తనతో రాజయ్య ఎమ్మెల్యే పదవికి, నియోజకవర్గానికి మచ్చ తెచ్చాడని, దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డాడని, దీనికి ఆధారాలు నా వద్ద వున్నాయని ప్రకటించాడు. వీరిద్దరూ బిఆర్ఎస్‌లో వున్నప్పుడే వీరిద్దరి మధ్య వ్యక్తిగత వైషమ్యాలు పెరిగాయి. దీంతో 'స్టేషన్' బిఆర్ఎస్ రెండు ముక్కలయ్యింది. వీటిని నియంత్రించడంలో బిఆర్ఎస్ నాయకత్వం సైతం విఫలమైంది. ఎంపి ఎన్నికలకు ముందు 'కడియం' కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్‌లో 'తాటికొండ'కు ఎదురు లేకుండా పోయింది. తరుచూ వీరిద్దరి మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు ఆసక్తికరంగా మారాయి.

యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ వరంగల్ జిల్లాను ఒక పారిశ్రామికంగా అభివద్ధి చేయుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులలో ముఖ్యంగా మామునూర్, ఎయిర్ పోర్ట్, మేఘ టెక్స్టైల్ పార్కు,ఇన్నర్ రింగ్ రోడ్ పనుల ల్యాండ్ ఏక్విజేషన్ పనులు యుద్ధపాతి ప్రాదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతి మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులు ప్రణాళిక బద్దంగా నిర్వహించుట పనుల పురోగతి పైన వారం వారం సమీక్ష నిర్వహించడం జరుగునని, ఆ సమీక్ష సమావేశానికి సంబంధిత అధికారులు ముందస్తు నివేదికల రూపంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించి పనులు వేగవంతం చేసేందుకు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్ డీ ఓ సత్యపల్ రెడ్డి, తహసీల్దార్లు, నాగేశ్వరరావు, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి , ఇరిగేషన్ ఈఈ రామకష్ణ , నేషనల్ హైవే అధికారి ఇండస్ట్రీ సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి

నవతెలంగాణ-వరంగల్

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజమణి అన్నారు. జిల్లా లోని లిట' సిటీ ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఈ క్రీడా పోటీలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అందరితోపాటూ దివ్యాంగులు సమానమేనని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులందరికి జూనియర్స్ (10-17 సం. ల బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18-54 సంవత్సరాలు మహిళలు, పురుషులకు వేరు వేరుగా) అన్ని విభాగాలలో ఆటల పోటీలు (రన్నింగ్, వీల్ చైర్ రేస్, షాట్ పుట్, క్యారమ్స్, చెస్) నిర్వహిస్తున్నారు. ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని తెలిపారు.ఈ జిల్లా స్థాయి క్రీడలలో జిల్లా నలుమూలలకు చెందిన వికలాంగులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3న బహుమ తులు అందజేయడం జరుగుతుందని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లు విద్యా, దెబోరా, జూనియర్ అసిస్టెంట్ హేమలత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్,సూపర్వైసర్స్ కళ్యాణి, కవిత పాల్గొన్నారు.



కబ్జాకి యత్నం.. అడ్డగించిన వాటాదారులు

-అడ్డదారిలో భూమి ఆక్రమణ
-స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- సీఐ రమణ ఆధ్వర్యంలో విచారణ

నవతెలంగాణ-ఖానాపురం

కాయ కష్టం చేసి చెమటోర్చి సంపాదించిన రూపాయలతో గ్రామంలోని 22మంది కలిసి సుమారు 20ఎకరాల భూమిని భూస్వామి దగ్గర కొనుగోలు చేశారు. లిఖితపూర్వక పత్రాలు సైతం పెద్దమనుషుల సమక్షంలో రాసుకున్నారు. ఇది గ్రామ ప్రజలకు అందరికీ తెలిసిన విషయమే.. కాగా కొనుగోలు చేసిన వారు భూమి మాదే అనే భరోసాతో కాలక్రమేనా వివిధ ప్రదేశాలలో జీవనం కొనసాగిస్తూ స్థిరపడినారు. కొనుగోలుదారులలో కొందరు గ్రామాన్ని అంటిపెట్టుకొని ఉంటూ, భూమిని ఎలాగైనా స్వాధీన పరుచుకోవాలనే దురుద్దేశంతో భూమి తమదే అంటూ స్థలంలో గుడిసెను ఏర్పాటు చేసుకున్నారు. భూమిని కొనుగోలు చేసిన మిగతా వాటాదారులు శుక్రవారం ఉదయం భూమిని చదును చేసుకునేందుకు వెళ్లగా.. కబ్జాదారులు వాటాదారులతో దురుసుగా ప్రవర్తించారు. కాగా ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తదుపరి వాటాదారులలో కొందరు తమపై కబ్జాదారులు దురుసుగా ప్రవర్తించడంతో పాటు కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఐ మురళి ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నట్లు వారు తెలిపారు.



బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..

బుధరావుపేట గ్రామంలోని మోడల్ స్కూల్ పక్కన ఉన్న భూమిని 2008లో గజ్జూరి శ్రీనివాస్ వద్ద నుండి 22మంది సుమారు 20ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. లిఖిత పూర్వకంగా కాగితాలు సైతం ఉన్నాయన్నారు. కొనుగోలుదారులలో కొందరు వ్యక్తులు గ్రామాన్ని వదిలి, జీవనోపాధి నిమిత్తం వేరే ప్రదేశాలకు వెళ్లినట్లు తెలిపారు. మరికొందరు గ్రామాలలో నివసిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న వారిలో కోడి మల్లేశం, కోడి అశోక్ వారిరువురు కొనుగోలు చేసిన భూమిలో గుడిసె వేసుకున్నారు. తదనంతరం వారిరవురు వాటాదారులకు భూమిని ఇవ్వకుండా, మొత్తం భూమిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో భూమి మాదే అంటూ మిగతా వాటాదారులకు భూమి లేదు అని తెలుపుతూ దౌర్జన్యానికి దిగి బెదిరింపులకు గురి చేస్తున్నట్లు వాపోయారు. వారి ద్వారా ప్రాణహాని ఉన్నట్లు తెలిపారు. పెద్దల సమక్షంలో వ్రాసుకున్న కాగితాలను పరిశీలించడంతోపాటు గ్రామంలో విచారణ చేపట్టి తమకు న్యాయం జరిగేలా చూసి తమ వాటకు వచ్చే భూమిని తమకు కేటాయించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఫిర్యాదు దారులలో గుడిసే ఐలయ్య, వేల్పుల సమ్మయ్య, చెడిపాక శ్రీను, బోర లింగయ్య, సోమరపు రవి,మోడెం మహేందర్, కునుసోత్ చక్రు,కొనుసోత్ ప్రమీల,సోమారపు చంద్రకళ, వేల్పుల సరోజన, మోడెం సాంబలక్ష్మి, జలిక రామ్మూర్తి, నీలం నర్సయ్య, చెడిపాక ఎల్లమ్మ, జినుక వెంకన్న ఉన్నారు.

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌కు వరంగల్ గంగపుత్రులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాదులో జరుగుతున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌కు శుక్రవారం వరంగల్ నియోజకవర్గంలోని 18వ డివిజన్ లేబర్ కాలనీ, అబ్బనికుంట ప్రాంతానికి చెందిన గంగపుత్రులు రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో హైదరా బాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈఫెస్టివల్ కార్యక్రమంలో పలు రకాల చేప వంటకాలు ప్రదర్శించబడతాయని, చేప వంటకాలలో ప్రతిభ కనబరిచిన మత్స్య కారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ ఫిషినరీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో స్వామి, శ్రీనివాస్, రాజేందర్, సంపత్, ప్రవీణ్ కుమార్, లింగమూర్తి, కుమారస్వామి, విజయ్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.



కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి

మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఖిలా వరంగల్‌లోని మధ్య కోట పిల్లల పార్క్‌లో జరిగే కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలని రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం వనభోజనాల ఆహ్వాన పత్రికలను మండల కేంద్రంలో మోకు దెబ్బ మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా కోశాధికారి, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దేవత లైన కంఠ మహేశ్వరస్వామి, కౌండిన్య మహర్షి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ లను పూజించుకొని గౌడ కులస్తులు అన్ని రంగాలలో అభివద్ధి చెందేలాకార్తీక మాస పూజ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మదెల సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు జోరు వీరయ్య గౌడ్, తాళ్ల పెల్లి కొమ్మాలు, దొంతి బాబు, దొంతి సంతోష్‌గౌడ్, మాచర్ల ఎల్లగౌడ్, గోడిశాల సురేందర్‌గౌడ్ , గాదెగోని సాంబయ్య గౌడ్, మచ్చిక సదానందం గౌడ్, పులి రమేష్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, ముంజ శ్యామ్‌గౌడ్, పాల్గొన్నారు.



బంగారం తాకట్టుదారులకు భరోసా కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ

నవతెలంగాణ-రాయపర్తి

ఎస్బిఐ బ్యాంకులో బంగారం తాకట్టుపెట్టిన ఖాతాదారులకు బ్యాంకు అధికారులు భరోసా కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఐత రాజు మాదిగ మాదిగ మాట్లాడుతూ.. కూతుర్ల పెళ్లిళ్ల కోసం, వ్యవసాయ పెట్టుబడి కోసం, వ్యాపారం కోసం కష్టపడి సంపాదించిన బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెడితే దుండగులు అపహరించడం అత్యంత బాధాకరం అన్నారు. బ్యాంకు అధికారులు బ్యాంకు భవనానికి కనీస రక్షణ సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. బ్యాంకులో దుండగులు బంగారం అపహరించడంతో తాకట్టు పెట్టిన ఖాతాదారులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని బాధపడ్డారు. బ్యాంకు అధికారులు రోజులు గడుస్తున్నా బంగారం తాకట్టు పెట్టిన వారి ఆవేదన పట్ల స్పందించకపోవడం శోచనీయం. బ్యాంకు అధికారులు ఇప్పటికైనా స్పందించి బంగారం తాకట్టు పెట్టిన వారికి భరోసా కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో పీరనీ రవీందర్ మాదిగ, ఐత రవి మాదిగ, పీరని యాకయ్య మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అందులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని రామన్నపేట ప్రాంతానికి చెందిన పాల నారాయణ (89) అనేది వ్యక్తి అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణ పార్థివ దేశాన్ని కాకతీయ మెడికల్ కాలేజీకి అప్పగించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు దానంచేయడం వల్ల వైద్య విద్యకు వైద్య పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అవయవ శరీరదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణవ్, నేత్ర సేకరణ నిపుణుడు నరేందర్ అసోసియేషన్ ప్రతినిధులు శంకర్ రావు యాదవ్, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, నారాయణ కుటుంబ సభ్యులు హైమావతి, నటేష్, రాకేష్, సురేష్, సురేఖ,తదితరులు పాల్గొన్నారు.



కుడా వైస్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేను బల్దియా ప్రధాన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కే తలమానికంగా కళా క్షేత్ర నిర్మాణాన్ని చేపట్టి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించడం వల్ల కళాకారులకు కళా ప్రదర్శనలు నిర్వహించడానికి వేదికగా మారిందని కళా క్షేత్ర నిర్మాణం పూర్తి అయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించిన వైస్ ఛైర్మెన్‌కుకళాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం, వరంగల్ హనుమకొండ జనగామ జిల్లాల నాటక సంఘ సమాఖ్య అధ్యక్షులు రమేష్, బిక్షపతి, రవీందర్, రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు జనార్దన్, రాష్ట్ర పరిశీలకులు బాలాజీ, వరంగల్ హనుమకొండ జిల్లాల కోశాధికారులు ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల ఇంచార్జ్ ఇస్మాయిల్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల తెలుసుకోవడానికి పాఠశాలకు వెళ్లగా, లోనికి రానివ్వకుండా అడ్డుకుంటూ, సమస్యలను బయటకు రానివ్వకుండా చూస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను బయటికి చెప్పుకోకుండా విద్యార్థులను అనేకరకాల భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై పోరాట చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకుంటున్న ప్రిన్సిపాల్ తన వైఖరి మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు మెమోరాండం

నవతెలంగాణ-శాయంపేట



రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఈబీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కాల్వల సత్యనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం మంది బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ వర్గాలు ఉన్నాయని, వీరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్ల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేదలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మధు, అశోక్ పాల్గొన్నారు.

ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

నవతెలంగాణ-శాయంపేట



ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ఈ కామ్ ఎక్స్‌ప్రెస్ డెలివరీ బాయ్‌కి కాలువిరిగిన సంఘటన శుక్రవారం అప్పయ్య పల్లి గ్రామ శివారులోని మూలమలుపు వద్ద చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం రేగొండ మండలం దామెరంచపల్లి గ్రామానికి చెందిన కునూరి శ్యాంసుందర్ ఈకామ్ ఎక్స్‌ప్రెస్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం డెలివరీ ఇవ్వడానికి ద్విచక్ర వాహనంపై వెళుండగా అప్పయ్యపల్లి గ్రామ శివారులో మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో శ్యాంసుందర్ కాలువిరిపోవడంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా ఈఎంటి తక్కల నరేష్, పైలెట్ కత్తుల రాజు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం వరంగల్‌కు తరలించారు.

ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-దామెర

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపూర్‌లో పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ఉద్దేశించి పశువైద్యాధికారి డాక్టర్ దీపిక మాట్లాడుతూ రైతులు పశువులు ఎదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో సూది వేయించినప్పుడు మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓలక్ష్మణ్, సిరాజుద్దీన్ ఎల్ఎస్ఏ,శంకర్ గోపాలమిత్ర సూపర్‌వైజర్ ప్రకాష్‌రెడ్డి, గోపాలమిత్రులు గోపు సతీష్, కుమారస్వామి పాల్గొన్నారు.

అవగాహన లేని వారితో సమగ్ర సర్వే

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే అవగాహన లేని వారితో చేపిస్తున్నారని బహుజన స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల గణన సర్వేలో కుటుంబాల ఆస్తులకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. నిరుద్యోగులకు, కూలీలకు కూడా నెలకు 50,000 ఆదాయం ఎక్కడి నుంచి వస్తున్నాయో స్పష్టమైన సమాధానం చెప్పాలని అన్నారు. కుల గణలలో కేవలం కులాలను మాత్రమే నమోదు చేసుకోవాలని, ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యులు చెప్పక ముందే వాళ్ల ఇష్టానుసారంగా సర్వేలో రాసుకునివెళ్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు, ఉద్యోగులతో సమగ్ర సర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు.

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఐనవోలు

మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక సైన్స్‌చెకుముఖి పోటీల్లో జడ్పీ హెచ్ఎస్ ఒంటిమామిడిపల్లి విద్యార్థులు పెండ్లి స్వాతి ముత్యం, తరాల రోహన్, మద్దూరి సుష్మలు ఉత్తమప్రతిభతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా విద్యార్థులను మెమోంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సదానందం మాట్లాడుతూ జేవీవీ నిర్వహించిన చెకుముఖి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకశక్తిని పెంపొందిచేవి గా ఉన్నాయని భవిష్యత్ లో వీరిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ సకీనాబీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లినవీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : జేవీవీ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్ శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల రెసిడెన్సియల్ స్కూల్‌లో నిర్వహించగా జెవివి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి.ప్రభాకరాచారి మాట్లాడుతూ వర్ధమానవిద్యార్థులు కాలుష్య నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించేందుకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్(జి) ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, సుమలత, అశోక్, రాజ గోపాల్, లీలావతి, అరుణ్ కుమార్, రాజకుమారి, పాషా, సారంగపాణి తదితరలు పాల్గొన్నారు.

ఇద్దరు బంగారం దొంగల అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూరు



చేతబడి నుండి ఆరోగ్యం నయం చేస్తానని నమ్మించి మోసం చేసి బంగారం కాజేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్‌చేసి బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ కిశోర్‌కుమార్ తెలిపారు. శుక్రవా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పెంచికలపేటకు చెం దిన పెరుమాండ్ల రాజ్యలక్ష్మీ నుండిబంగారం కాజేసిన చిక్మెంటికలు, వనమూలికల వ్యాపారి ముద్దర్ని రతన్‌కుమార్ అలియాస్ ఎ.పుల్లయ్య, ఆయన సతీమణి ముద్దర్ని రతన్‌కుమారి అలియాస్‌శాంతిలను శుక్రవారం వాహన తనిఖీల్లో పట్టుకున్నట్లు వివరించారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలం ముత్తోజీపేటకు చెందిన పుల్లయ్య, శాంతిలు చిక్మెంటికల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. ఈక్రమంలో వ్యాపారం భాగంగా ఈనెల 2న మండలంలోని పెంచికలపేటకు వచ్చిన శాంతి అలియాస్‌రతన్‌కుమారి వృద్ధురాలి వద్ద వెంట్రుకలు తీసుకుంటున్న సమయంలో ఆమె తన కుటుంబపరిస్థితి బాగా లేదని తన కుటుంబానికి ఎవరో చేతబడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. అవకాశం ఎదురు చూస్తున్న శాంతి ఆమెపైఉన్న బంగారంపై కన్నువేసి ఎలాగైనా కాజేయాలని తీర్మానించుకుని మాటల్లో దింపి తనకు తెలిసిన భద్రాచలంలోని వ్యక్తి చేతబడికి విరుగుడుచేస్తాడని నమ్మించింది. విషయాన్ని తన భర్త రతన్‌కుమా ర్ చెప్పి ఈనెల 12న పెంచికలపేటలోని ఆ వృద్ధురాలి ఇంటికి పంపించగా పూజలుచేసిన ఆయన వృద్ధురాలి ఒంటిపై నుండి బంగారం తీసి డబ్బాలో ఉంచి మిగతా కార్యక్రమాలు పూర్తి చేశాడు. ఈ విషయం బయట ఎక్కడా చెప్పవద్దని చెబితే మంచికాదని చెప్పి అక్కడనుండి బంగారంతో ఉడాయించాడు. మోసం నుండి తేరుకున్న వృద్ధురాలు బంగారం కనిపించక పోవడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. శుక్రవారం ఆత్మకూరు పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న రతన్‌కుమార్, శాంతిలు పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పోలీసులు చాకచక్యంగా పట్టుకుని తమదైన శైలిలో విచారించగా వృద్ధురాలి వద్ద బంగారం కాజేసిన విషయం ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి బంగారం రికవరీ చేశారు.

వైద్యం చేస్తానని బురిడీకొట్టించి బంగారాన్ని దోచుకున్న కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచి ఆత్మకూరు పోలీసులను పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అభినందించారు. ఎస్సై జే పరమేష్ ,జి నర్సింగరావు హెడ్ కానిస్టేబుల్ ,ఏ రమేష్ కానిస్టేబుల్, బి.రమేష్, కానిస్టేబుల్‌లను పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ సంతోష్ ప్రోత్సహించి రివార్డు అందించారు.

టీజీ ఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్‌కి రూ.1లక్ష విరాళం

నవతెలంగాణ-నయీంనగర్



రాష్ట్ర విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణా ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డిని సెక్రెటరీ అంజయ్య, అధ్యక్షులు అశోక్, డైరెక్టర్ ఫైనాన్స్ ఇంచార్జి వి.తిరుపతిరెడ్డి, షరీఫ్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా టిజి ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్టుకు రూ.1లక్ష విరాళంగా అందచేశారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ అనాథలకు సేవ చేయడానికి ముందుకు వచ్చి రూ.1లక్ష విరాళంగా అందచేసి సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం హర్షణీయమని ఇది ఎందరికో స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఓఏటి టిజిఎన్పీడీసీఎల్ అధ్యక్షులు వి . వేణు బాబు, సెక్రటరీ యం. సుదర్శన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నట్టి ఉపేందర్, నవీన్ కుమార్ , టిజిఎన్పీడీసీఎల్ కార్యదర్శి వెంకట్ , జెన్కో, ట్రాన్స్కో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

- దివ్యాంగులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- అంతర్జాతీయ దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాం గుల క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు అందరితోపాటు సమానమేనని, ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే స్వచ్ఛంద సంస్థలతో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్యాటరీ సైకిల్స్, కృత్రిమ కాలు, చేతలు, అవయవాలు అందజేశామన్నారు. చిన్నారుల్లో జన్యుపర లోపాలను అంగన్‌వాడీ సెంటర్లలో ముందస్తుగానే గుర్తించాలన్నారు. వారికి ప్రత్యేకంగా స్పీచ్ థెరపీ, మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స అదిస్తే 80 శాతం వ్యాధిబారి నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లలో 5శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, ఇంచార్జి డివైఎస్ఓ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మహేందర్, దివ్యాంగ ప్యారా జెనరల్ సెక్రటరీ ప్రశాంత్, రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ఈనెల 26న కలెక్టరేట్ ముందు కార్మికుల ధర్నా
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

కేంద్రంలో మూడోసారిఅధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్‌లో బొట్లకుమార్, మల్లికార్జున్, రాణి, బండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన హనుమకొండ నార్త్ ఏరియా సీఐటీయూ ప్రథమ మహాసభకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాకట్టు పెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపంచేస్తూ స్వదేశీ విదేశీ సంస్థలకు దోచిపెడుతుందని విమర్శించారు. మన జాతీయ వనరులను, సంపదను లూటీ చేస్తూ ప్రజావ్యతిరేక నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని విమర్శించారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికవర్గం రక్తతర్పణ చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, దోపిడి వర్గాలు కార్పొరేట్ శక్తులకు ఈ దేశ సంపదను కట్టబడుతుందని విమర్శించారు. నవంబర్ 26న దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే నిరసన కార్యక్రమాలలో కార్మిక వర్గం వేలాదిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నార్త్ ఏరియా నూతన కమిటీ ఎన్నిక ...

హనుమకొండ నార్త్ ఏరియా మహాసభలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నార్త్ ఏరియా కమిటీ కన్వీనర్‌గా మంద మల్లేశం, కన్వీనర్లుగా ఇంజపెల్లి రాజు, బొట్లకుమార్, మల్లికార్జున్, సురేందర్, రాధ,జోగం శ్రీను, పాపయ్య, బండ్ల శ్రీనివాస్, రాణితోపాటు మొత్తం 27 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు సీఎం కుట్ర : గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



సీఎం ప్రతిపక్షాలపై విమర్శలుగుప్పిస్తూ బలహీనపరిచే కుట్రచేస్తున్నాడని, ఆ కుట్రలోనే సీఎం మునిగిపోతాడని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని గోవిందాపూర్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల భూములను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, దీంతో ప్రభుత్వం ప్రతిపక్షంకుట్ర చేయించినట్లు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. 2023 భూ సేకరణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందని, దీనిప్రకారమే భూ సేకరణ చేయాలని, 13 వేలఎకరాల భూసేకరణ చేపట్టి పరిశ్రమలు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, 14వేలఎకరాల భూసేకరణ చేసి రెడీగా ఉన్నప్పటికీ, మరలా భూసేకరణ అనడంతో రైతులు ప్రజలు తిరగబడ్డారని అన్నారు. మాజీ ఎమ్మెల్యేను అర్ధరాత్రి అరెస్ట్ చేసిజైల్లో పెట్టారని, దీనిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ధర్నా కార్యక్రమానికి సిద్ధపడగా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని, హైకోర్టును ఆశ్రయిస్తే 25న ధర్నాకు అనుమతి ఇచ్చిందని, నిరసన తెలియజేసే అధికారం ప్రతిపక్షాలకు లేకుండా ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ప్రతిపక్షాలను బలహీన పరిస్తే ప్రజలే ప్రతిపక్షమై ఎదురుదాడికి దిగుతారని ధ్వజమెత్తారు. ప్రతి పక్షాలను తిట్టడం కాకుండా పరిపాలనపై దృష్టిపెట్టాలని సీఎంను కోరారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీపైపట్టు సాధించే ప్రయత్నం చేసుకోవాలని, ఎమ్మెల్యేలు, మంత్రివర్గ సహచరులు ఒకేతాటిపై నడిచే పరిస్థితిలో లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదేళ్లకాలంలో జనరంజక పాలన చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

మండలంలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన దాసి శ్రావణ్‌కుమార్-స్వాతి దంపతుల కుమార్తె వర్షిని శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచులు అరికిళ్ళ ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్, బైరి శ్రీనివాస్, దైనంపల్లి సుమన్,రాజేందర్, వెంకన్న, కరస్ బాబు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీసీఎం కేసీఆర్‌ను కలిసిన దాస్యం వినయ్‌భాస్కర్





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో శుక్రవారం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

హనుమకొండ జిల్లా 55వ డివిజన్ భీమారంలోని బీఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్ ఆధ్వర్యంలో దాస్యం వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగాల విక్టరీబాబు, చింతల లక్ష్మణ్ యాదవ్,పోగుల రమేష్,నాతి సమ్మయ్య రాయి కంటి సురేష్, గుంజే సాయికుమార్, పోరెడ్డి శ్రీనివాస్, సంగాల సరోజన, బేతల్లి యాకయ్య, నమ్మిండ్ల రవి, బూర రాంరాజ్, బూర కిట్టు,ఉప్పు ప్రభాకర్,ఉప్పు రమేష్, దేవర సమ్మయ్య, మెరుగోత్తు రఘు, జక్కుల శెంతన్, గడ్డం భగత్, గాదే మహిపాల్, పల్లపు రవికుమార్, కొండేటి హరీష్, ఫెరోజ్, బిఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మొక్కలునాటి కేక్‌కట్ చేసి దాస్యం వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సారంగపాణి, లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, బాపురావు, సదాంత్, కోటేశ్వరరావు, సుంచుకృష్ణ,పోలేపల్లి రామ్మూర్తి, నాయకులు రజినీ కుమార్, బుద్దె వెంకన్న విజయ్ రాజు రఘు మహేష్ వరుణ్, గౌస్‌ఖాన్, అహ్మద్, ఆరూరి రంజిత్, భైరపాక ప్రశాంత్, మధుకర్, తస్లీమా పాల్గొన్నారు.

దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా టీం డీవీబీ సభ్యులు హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, శ్రీకాంత్ చారి, ఆర్కే నరేంద్ర రాకేష్ యాదవ్, ప్రణయ్, సజన్, ప్రదీప్, సిద్ధు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను శుక్రవారం 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చి స్వీట్ పంచుతూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, గబ్బెట శ్రీనివాస్ ,ఎండి అఫ్జల్, నయీమ్ జుబేర్, కొండ్ర శంకర్, మరియాల కష్ణ ,తండ మల్ల వేణు, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, మతిన్, బైరి ప్రభాకర్, దువ్వ నరేష్, అన్నం రాజ్ కుమార్ ,బొట్టు రాజు ,కందుకూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ చుంచు విజేందర్, మాజీ సర్పంచ్ చుంచు రవి, బుద్ధ వెంకన్న,పోలపల్లి రామ్మూర్తి, రంజిత్, కుక్కేస సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలు సాధిస్తాం

- వరంగల్ అడిషనల్ డీసీపీ రవి

నవతెలంగాణ-నయీంనగర్



ప్రతి విద్యార్థి పట్టుదల, లక్ష్య నిర్దేశనంతో కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలను సాధించవచ్చని వరంగల్ అడిషల్ డీసీపీ ఎస్.రవి అన్నారు. పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్‌ప్లాంట్ సైన్స్ రీసెర్చ్' అనే అంశంపై బోటనీ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జా తీయసదస్సుకు ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపి మాట్లాడుతూ ప్రతి మహిళా విద్యార్థినీలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా తమ చదువును కొనసాగించాలన్నారు. మహిళా పరిరక్షణకై షీ టీంలు ఎల్లవేళలా అందుబాటులో ఉన్నాయని , సైబర్ క్రైమ్ పై నిరంతరం అప్రమత్తత అవసరమని అన్నారు. విశిష్టఅతిథి ఢిల్లీ విశ్వ విద్యాలయం, జన్యుశాస్త్ర విభాగం ప్రొఫెసర్‌ఎం.వెంకట్రాజం మాట్లాడు తూ సమస్త ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం అనీ, వృక్ష శాస్త్రంలో ఆధునిక పోకడలైన జన్యు పునఃసృష్టి, జీవ సాంకేతిక శాస్త్రాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జె.కోటేశ్ కుమార్, విశ్రాంత ప్రొఫెసర్ ఎండి.ముస్తఫా, కేయూ బోటనీ విభాగాధిపతి లలితకుమారి, డాక్టర్ డి.సునీత, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐ క్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.అరుణ, అధ్యాపకులు శ్రీలత, జ్యోతిర్మయి, మహిత,మీనాక్షి, హెఫ్సిబా, మధు, మమత, రాజేశ్వరి, డాక్టర్ శ్రీనివాస్, బాలరాజు, సారంగపాణి, రాజు, ఉదయశ్రీ, ప్రశాంతి, రాంరెడ్డి, డాక్టర్ మహేష్, కవిత, సుమలత, డాక్టర్ యుగంధర్, భోధన బోధనే తర సిబ్బంది, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనువాదుల చెరనుండి రాజ్యాంగాన్ని రక్షిద్దాం

నవతెలంగాణ-హసన్‌పర్తి



75ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, మనువాదుల చేరనుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వంగపహాడ్‌లో రాజ్యాంగ దినోత్సవ ప్రచారోద్యమ కార్యక్రమా న్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లవుతున్నందున ఒక ఉత్సవం లాగ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరపాలన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల ను బానిసత్వం, దోపిడి, పీడన, అవిద్యనుండి రాజ్యాంగం విముక్తి కల్పించిదన్నారు. భారత రాజ్యాంగంపై అవగహన పెంపొందించుకొవాలన్నారు. 75 ఏళ్ళ సందర్భంగా లోక సభ, రాజ్యసభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసనమండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తిపై చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా నాయకులు పసుల దాసు,దోమ కొమురయ్య, సందెల రవిందర్, చింతం శ్రీనివాస్, పసుల సామ్ సన్, దోమ రమేష్, అరకిళ్ళ లెనిన్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

చదువుకు దూరం చేసేందుకు కుట్రలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యలో అనేక మార్పులు తీసుకొచ్చి, పేద విద్యార్థులు చదువుకు దూరం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ అన్నారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో ఏపీ విజయవాడ కేంద్రంలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న యుఎస్ఎఫ్ఐ జాతీయమహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కేడీసీ డిగ్రీ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తరుణ్ భరత్ కుమార్ నాగరాజు తిరుపతి శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

నవతెలంగాణ-వేలేరు

వ్యక్తిగత సమస్యలతో జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు యత్నించగా సమాచారం అందుకున్న వేలేరు పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళితే మండలలోని పీచర గ్రామానికి చెందిన నకీర్త రాజు అనే వ్యక్తి సమస్యలతో సతమతమవుతూ తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తన సోదరుడు నకిర్త రాఘవేంద్రకు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సమాచారం అందించాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కలా వెదికిన ఆచూకి లభించక పోవడం, ఫోన్ చేస్తే రాజు ఎత్తక పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన వేలేరు పోలీసులు లోకేషన్ ట్రాక్ చేసి రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న రాజును రక్షించి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం అందించగానే స్పందించిన పోలీసులకు రాఘవేంద్ర, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ లో 53వ డివిజన్ లష్కర్ సింగారం నయీమ్ నగర్ డివిజన్ ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ప్రతి గల్లీ గల్లీకి సీసీకెమెరా ఫిట్ చేయడం వాటి పర్యవేక్షణ చూసుకోవడం కోసం డివిజన్ లో సీసీ కెమెరా కమిటీ అధ్యక్షుడుగా నద్దునూరి రాజేష్ ఖన్నా ను డివిజన్ అన్ని మతస్తులు ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు ఎర్ర అబ్రహం, ఎండి.బాబాయ్. సంద్ర గిరి, ఎర్ర రామ్, ఎర్ర వరదరాజు, ఉపాధ్యక్షులు మట్టెడ అనిల్‌కుమార్, ఎర్ర మహేందర్, ప్రధాన ముఖ్య సలహాదారుడు మున్నంగి రఘు, కార్యదర్శి ఎర్ర నరేష్, రేణిగుంట్ల అశోక్, కోశాధికారి అలువాల ఎల్లేష్, అరకిల ఎల్లస్వామి, నాని, దామెర అరుణ్, సలహాదారుడు బొక్క ఏలియా, ప్రచార కార్యదర్శి ఎర్ర రాజు, కె.రాజేష్ కమిటీ సభ్యులుగాఎన్నియ్యారు.

ఎమ్మెల్యే నాయినిని కలిసిన టీఎన్‌జీఓస్ నాయకులు

నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని టీ ఎన్ జీ ఓస్ యూనియన్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ హనుమకొండ బాలసముద్రం లోని హయగ్రీవచారి మైదానంలో రూ.90కోట్లతో అద్భుతంగా నిర్మించిన కాళోజీ కలక్షేత్రాన్ని ముఖ్యమంత్రిచే ప్రారంభింపచేసిన ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘ నేతలు శ్యాంసుందర్, రాము నాయక్, లక్ష్మీప్రసాద్,సురేష్ ,శ్రీనివాస్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లు కూలి రోడ్డున పడ్డ ఆదివాసీ కుటుంబం

- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకోలు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూర్ (పిఎ) గ్రామపంచాయతీ పరిధి చింతలగుంపు గ్రామంలో ఆదివాసీ కుటుంబం నాలి స్వామి-సుమలత పెంకుటిల్లు గురువారం సాయంత్రం కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గత వర్షాలకే వారి ఇల్లు శిథిలావస్థకు చేరుకుంది. నిరుపేద కుటుంబం కావడంతో చేసేదేమీ లేక అందులోనే నాలి స్వామి సుమలత దంపతులు ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఈ తరుణంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇల్లు కూలింది. రెక్కాడితే కానీ డొక్కాడని పేద ఆదివాసి కుటుంబంను అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఆదుకోవాలని గ్రామస్తులు, ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల నాయకులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ విజయలక్ష్మి పరిశీలన



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ విజయలక్ష్మి పరిశీలించారు. రైతు పండించిన ధాన్యం కొనుగోలు చేసే సమయంలో స్థానిక ఐకెపి ఇన్చార్జి ఉండాలని అన్నారు. కాంటాలు, మాయి చ్చర్ విషయంలో రైతులకు సలహాలు ఇవ్వాలన్నారు. ధాన్యం కాంటా అయిన తరువాత తప్పనిసరిగా వెహికల్ ట్రక్ షీట్ అందించాలని అన్నారు. అనంతరం రైతులతో ముఖాముఖీ చర్చించారు. అనంతరం హమాలీ సంఘం వారితో వెయిట్ మిషన్‌పై అవగాహన కల్పించారు. సరైన తూకం వేయాలని రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని చెప్పారు.

నూతన సంస్కరణలు తీసుకొచ్చేందుకే...

- ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసనాన్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే విద్యా కమిషన్ జిల్లాల్లో చర్చా వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యా విధానంపై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర వర్గాల ప్రజలతో చర్చా, సూచనలు సలహాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు, మండల విద్యాశాఖ అధికారులకు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు స్వాగతం పలికారు. జిల్లాలో మొత్తం పాఠశాలలు 541 ఉండగా విద్యార్థులు 46862మంది ఉన్నారని అన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలలు(ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్) 432, కేజీబీవీలు 11, మోడల్ స్కూల్స్ 6, యుఆర్ఎస్ 1 ఉందన్నారు. మొత్తం 450పాఠశాలలో 19500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఇతర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 23 ఉన్నాయని, అందులో జ్యోతిబాపూలే పాఠశాలలు 5, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 2, ఆశ్రమ స్కూల్స్ 7, టీడబ్ల్యూపిఎస్ 6, మైనారిటీ గురుకులం 1 ఉన్నాయని, వీటిలో 5689 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడిచే పాఠశాలలు 68 ఉన్నాయని, వీటిలో 20955మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ 432 పాఠశాలలు 1829 పోస్టులు మంజూరయ్యాయని, అందులో 1606 మంది ఉపాధ్యా యులు పనిచేయుచున్నారని అన్నారు. 223 ఖాళీలు ఉన్నాయని వివరించారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ సంవత్సరం ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల ఉచిత యూనిఫామ్ అందించినట్టు చెప్పారు. అనంతరం కమిటీ సభ్యులు జ్యోత్స్నారెడ్డి మాట్లాడుతూ.. చర్చ కు వచ్చిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారని అభినందించారు. కమిటీ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన కమిషన్ ప్రతి నిత్యం సంస్థలతో, అనుభజ్ఞులతో సమాలోచనలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు వల్ల ఇతర వర్గాల్లో తత్సంబంధాలు ఉండటం లేదని అన్నారు. ఆ కోణంలోనే ఆలోచన చేసి సమీకృత పాఠశాలలు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులోమ భాగంగా 28 పాఠశాలలు నిర్మాణానికి అంకురార్పణ జరిగినట్లు తెలిపారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో నాణ్యమైన విద్యా విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డీఈఓ రాజేందర్, డీపీఆర్వో శ్రీనివాస్, ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సునిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.







ప్రేరణ తరగతులు నిర్వహించాలి

రవాణా సౌకర్యాలు, మౌలిక సదుపాయాల లేమి వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థుల తల్లితండ్రులు ఆసక్తి చూపడం లేదని, రీడింగ్ రూములు ఏర్పాటు, డ్రిల్ పిరిడ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులచే విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించాలని చర్చావేదికలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, వక్తలు సూచించారు. ఐఐటి, జే ఈఈ, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు మెటీరియల్ అందించాలని సూచించారు. వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది నియామకాలు చేపట్టాలని, అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించాలని తెలిపారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్స్ సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం అల్పాహారాన్ని ఇవ్వాలని, ఇంటర్ లో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో స్కిల్స్ వెలికి తీసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధిస్తాయని పేర్కొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా...విద్యార్థులు

మహదేవపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు సాయి ప్రదీప్తిక, అన్వితల నేత్రావదానం చర్చా వేదికలో ప్రత్యేక ఆకర్షణగా నిలించింది. వారిని చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిటీ సభ్యులు అభినందించారు.

విద్యార్థులు సైన్స్‌లో పట్టు సాధించాలి



నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు సైన్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచి పట్టు సాధించాలని ప్రిన్సిపాల్ మేకల రమేష్ అన్నారు. చిట్యాల మండలంలోని ఆదర్శ పాఠశాల/ కళాశాలలో గురువారం చెకుముకి మండలస్థాయి పోటీలలో ద్వితీయ బహు మతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యా ర్థులు నిహారిక(టెన్త్ క్లాస్), చరణ్ తేజ్(నైన్త్ క్లాస్), శశాంక్(8వ తరగతి) ఉ త్తమ ప్రతిభ కనబరిచినట్టు తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాలు విద్యా ర్థులకు దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు గ్రామ మండల జిల్లా స్థా యికి వెళ్లడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి జో త్స్న, రాజు, శివను అభినందించారు. వాణి, ఆయేషా, సమీరా, ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామ స్వామి, భాస్కర్, సాగర్, రాజేంద్రప్రసాద్, శే బీరు ద్దీన్, రాజు, ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షులుగా సిహెచ్ రాజ్ వీరు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్


భూపాలపల్లి జిల్ల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షులుగా సిహెచ్ రాజ్‌వీరుశ్రీఱ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ బెతెల్ ఇవాంజిలికల్ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో పరిచర్య చేస్తున్న పన్నెండు మండలాల పాస్టర్ల సహ కారంతో జిల్లా నూతన కమిటి గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ ఏ మనోహర్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఏ బన్సీలాల్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ బత్తుల రవీందర్, కార్యదర్శిగా పాస్టర్ డి భాస్కర్, కోశాధికారిగా కె పాలు కుమార్, ఎక్స్ నంబర్‌గా పాస్టర్ ఎస్ ఆధాము, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

దామెరకుంట గ్రామ యాదవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అఖిల భారత యాదవ మహాసభ కాటారం డివిజన్ హాడక్ కమిటీ ఆధ్వ ర్యంలో కాటారం మండలంలోని దామెరకుంట గ్రామ యాదవ సంఘం నూ తన కమిటీని నియమించారు.గౌరవ అధ్యక్షుడుగా మొగిలి లచ్చయ్య యా దవ్, అధ్యక్షుడుగా ముద్దం కుమార్‌యాదవ్,ఉపాధ్యక్షుడుగా సిద్ధి చిన్న గట్టయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ముద్దం రమేష్ యాదవ్,కోశాధికారిగా సిద్ధి పెద్దగట్టయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా బోయిని సమ్మయ్య యా దవ్, ప్రచార కార్యదర్శిగా ఇరనేని ఓదన్న యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గద్దం చంద్ర య్యయాదవ్, అబ్బినేని ఐలయ్యయాదవ్, గడవేని దేవేందర్‌యాదవ్,రాజ్ కుమార్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, సంతోష్‌యాదవ్ పాల్గొన్నారు.



మానేరు వాగులో తాత్కాలిక మట్టి రోడ్డు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం కలికోట గ్రామ శివారులో గల మానేరువాగులో తాత్కాలిక మట్టి రోడ్డు వేశారు. ప్రయాణికుల ప్రయాణం భద్రత కట్టుదిట్టం చేయడం కోసం పెద్దపల్లి జిల్లా నుంచి, భూపాలపల్లి జిల్లా నుంచి కొన్ని మాసాలుగా వర్షం కారణంగా మానేరు వాగు ప్రవహిస్తున్నది. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఓడేడు గ్రామ ప్రజలు మట్టి రోడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా వాగు అవతల ఉన్న ప్రజలు ప్రయాణ విషయంలో సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి రుసుము తీసుకోకుండా చర్యలు చేపడతామని గ్రామ ప్రజలు శుక్రవారం విలేకరులకు తెలిపారు.

ఏజెన్సీలో మావోయిస్టుల ఘాతుకం

- ఉలిక్కిపడ్డ గిరిజన పల్లెలు
- బిక్కుబిక్కుమంటున్న ఇన్‌ఫార్మర్‌లు
- ఇద్దరి హత్యతో పోలీసులకు సవాల్ విసిరిన మావోయిస్టులు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజన పల్లెల్లో మావోయిస్టుల కదలికలు మళ్లీ మొదలయ్యాయి. వరుస హత్యలతో మావోయిస్టులు పోలీసులకు సవాల్‌గా మారారు. గతంలో జరిగిన మావోయిస్టు ఘాతుకాలను మరువకముందే మావోలు గ్రామాల్లో చొరబడి ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలకు పాల్పడుతున్నారు. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో బాల లక్ష్మీపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఉికే రమేష్ అతని సోదరుడు ఉికే అర్జున్‌ను గొడ్డల్లతో నరికి చంపిన అనంతరం వెంకటాపురం, వాజేడు మండలాల మావోయిస్టు కార్యదర్శి శాంత పేరుతో ఈ హత్యను మేమే చేశామంటూ బహిరంగ లేఖలు విడుదల చేశారు. దీంతో ఆ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటనతో గిరిజన పల్లెలు ఒకసారిగా ఉలిక్కిపడ్డాయి. గతంలో 2021 డిసెంబర్ 22న డ్రైవర్ కొరుస రమేష్‌ను తీసుకెళ్లి మావోయిస్టులు హతమార్చారు. ఇలా వరుస హత్యలు చేస్తూ మావోయిస్టులు వారి ఉనుకుని చాటుకుంటున్నారు. పోలీసులు మావోయిస్టులపై ఉక్కు పాదం మోపి అనునిత్యం పదుల సంఖ్యలో ఎన్కౌంటర్లను చేస్తున్నప్పటికీ కొత్త దనంతో మావోయిస్టులు పుట్టుక రావడం గ్రామాల్లోకి చొరబడడం హత్యలు చేయడం లాంటి సంఘటనలను పోలీసులు జీర్ణించుకోలేకపోతున్నట్లు సమాచారం. ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలాల్లో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల నుండి సమాచారం అందుకున్న పోలీసులు స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ దళాలతో అడవుల్లో మారుమూల గిరిజన ప్రాంతాల్లో మోహరించి కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా గొత్తికోయగూడాల్లో పరిశీలిస్తూ అనుమానితుల ఆధార్ కార్డులను సేకరిస్తున్నారు. గ్రామాల్లో కూడా అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మావోయిస్టులు కొంతకాలం వారిని కొరియర్‌గా వాడుకుంటూ చివరికి వారినే హతమారుస్తున్నారని పోలీసులు వెల్లడిస్తున్నారు. దీంతో ఇన్‌ఫార్మర్లు గ్రామాల్లో బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నట్లు తెలిసింది.

నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే అంశంపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వేడి నీటి సదుపాయం కల్పించాలన్నారు. వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. పప్పులు, ఇతర దినుసులు ఇతర సరఫరా సామగ్రి విషయంలో నాణ్యత పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమంను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు,మధ్యాహ్న భోజన సౌకర్యాలు కూడా తనిఖీ చేయాలని అన్నారు. సంబంధిత నివేదిక సోమవారం నాటికి అందచేయాలని, ఈడీఎం నివేదికలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర్ టిఎస్



నవతెలంగాణ- ములుగు

1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ములుగు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర టిఎస్ కోరారు. స్వీప్ జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ, అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు) ఎం సంపత్రావు, స్వీప్ సెల్ఫీపాయింట్‌ను తయారు చేసి అవగా హన కల్పించడం కోసం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయగా శుక్రవారం ప్రారం భించారు. ఈనెల 28 వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉందన్నారు. జిల్లా లో స్వీప్ జిల్లా నోడల్ అధికారి, నియోజక వర్గ నోడల్ అధికారి ఆధ్వర్యంలో జిల్లా లోని డిగ్రీ కళాశాల, ప్రధాన రహదారి కూడలి, సంతలలో ప్రజలకు వివిధ అవ గాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 23 శనివారం, 24 ఆది వారం స్పెషల్ కాంపెనింగ్ ద్వారా జిల్లాఓటు శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి డిఆర్డిఓ ,అదనపు జిల్లా కలెక్టర్, (స్థానిక సంస్థలు) ఎం సంపత్అవు, నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి ఎ సతీష్, డీపీఎం, డిఆర్ డిఏ, ములుగు ఎన్నికల కార్యాలయ సూపరింటెండెంట్ సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే

- పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి రిటైర్డ్ సింగరేణి కార్మికుల కొరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్టు ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు రిటైర్డ్ కార్మికుల సౌకర్యార్థం హెల్త్ కార్డ్ లైఫ్ సర్టిఫికెట్, కారుణ్య నియామకాలు, సీఎం పిఎఫ్ , గ్రాట్యుటీ తదితర స మస్యలపై గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని తెలిపారు. సమస్యలపై కార్మికులు సం బంధిత పత్రాలు జత చేసి రాతపూర్వకంగా పర్సనల్ మేనేజర్ కు అందిం చాలని తెలిపారు.

వ్యాపారులకు విక్రయించి నష్టపోవద్దు

- ఎస్ఐ అచ్చ కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావు పేట

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్ట పోవద్దని, ప్రభుత్వ విక్రయ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని పస్రా ఎస్ఐ ఎచ్చ కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడ్లు అమ్మిన డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు కానీ ఓటిపి కాని, తెలియని వ్యక్తులు పంపిన లింకులు కానీ ఓపెన్ చేయొద్దన్నారు. మండ లంలోని రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకు రావా లని సూచించారు.

24న శంకరాజపల్లిలో మెగా వైద్య శిబిరం

- 30మంది డాక్టర్లతో వైద్య సేవలు

నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని శంకరాజపల్లి గ్రామంలో ఈనెల 24 న మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. హనుమకొండకు చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల సమస్యాత్మక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. కాగా రోటరీ క్లబ్ సభ్యులైన కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు ప్రదీప్‌రావు సమస్యాత్మక, జ్వర పీడిత ప్రాంతమైన శంకరాజపల్లి గ్రామాన్ని రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ కాకులమర్రి ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది వైద్యులతో మేఘా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రతి రోగికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు సమీప గోత్తికోయగుడాల గిరిజనులు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కా కుల మర్రి లక్ష్మీనరసింహారావు, నాయకులు ప్రదీప్ రావు శుక్రవారం కోరారు.

పంచాయతీ కార్యదర్శి హత్య పట్ల నిరసన

నవతెలంగాణ -తాడ్వాయి

పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో వాజేడు మండలం పేరూరు పంచాయతీ కార్యదర్శి ఉికె రమేష్‌ను మావోయిస్టులు గురువారం రాత్రి హత్య చేశారు. దానిని నిరసిస్తూ మండల పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వారు మాట్లాడారు.ఏజెన్సీ గ్రామాల్లో ఎన్నో సమస్యలతో ఉద్యోగ బాధ్యతలు చేస్తున్న వారిని పోలీసులు విప్లవ గ్రూపుల కొరియర్లుగా, ఇటు మావోయిస్టులు పోలీసులు కొరియర్లు వేధిస్తూ హతమార్చం దారుణమన్నారు. పంచాయతీ కార్యదర్శి కొరియర్ అయితే ప్రజా కోర్టులో శిక్షించాలని అన్నారు కార్యదర్శి రమేష్ భార్య పిల్లల భవిష్యత్తు ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, కాల్వపల్లి కార్యదర్శి పిట్టల రవి, నార్లాపూర్ కార్యదర్శి ధర్మేందర్, నర్సాపూర్ (పిఏ) కార్యదర్శి వై భార్గవ్, మేడారం కార్యదర్శి సతీష్, రాజశేఖర్, 18 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





నేడు కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల రాక

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

నేడు 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు రామ్‌నగర్ గ్రామ పంచాయతీ, ఎల్బీనగర్, మాన్యతండాలను సందర్శించనున్నారని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం రాంనగర్ గ్రామ పంచా యతీ పరిధి ఎల్‌బీనగర్, మాన్యతండాలను జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లా డారు. కార్పొరేట్ సంస్థ ప్రతినిధులు సందర్శించనున్న నేపథ్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మండల అధికారులను ఆ దేశించారు. గ్రామాల్లో కావాల్సిన వాటర్ ట్యాంకు, స్ట్రీట్ లైట్స్ తదితర సౌక ర్యాలు, గ్రామ ప్రజలకు కావాల్సిన ఇతర సౌకర్యాల గురించి గ్రామ సభలో కార్పొ రేట్ సంస్థ ప్రతినిధులకు తెలియజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాన్ సంస్థ సతీష్, డేవిడ్, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, ఎంపీఓ శరత్, పంచాయతీ సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మహా సభను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబశివ

నవాతెలంగాణ-వెంకటాపురం

డిసెంబర్ 6,7 తేదీల్లో ఏటూరునాగారం మండల కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) ములుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహించేందుకు సభలో చర్చిస్తారని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మహా సభకు జిల్లాలో ఉండే కార్మికులు, ఉద్యోగులు వ్యాపారస్తులు,రైతులు,సహాయ సహకారాలు అం దించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను, వంకా రాములు, మండల నాయకులు ఆదినారాయణ, చారి, మాణిక్యం, ప్రసాద్, బాబు రావు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-పాలకుర్తి

పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని బమ్మెరలో చోటుచేసుకుంది. ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మెర గ్రామానికి చెందిన 8 మంది జోగు అబ్బయ్య ఇంటి సమీపంలో గల కాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించామని తెలిపారు. దాడుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. పేకాట స్థావరం నుండి 5సెల్‌ఫోన్లు, 2270 నగదును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ పేకాట ఆడడం నేరమన్నారు. మండలంలో పేకాట ఆడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో పోలీస్ కానిస్టేబుళ్లు సంపత్, వల్లాల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర

నవతెలంగాణ-బచ్చన్నపేట



జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ ఆదేశాల మేంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయో త్సవాల సందర్భంగా జనగామ టీమ్, తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజాపాలన కళాయాత్రలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంతోపాటు ఆలింపూర్, కట్కూరు గ్రామాల్లో ప్రభుత్వం అమలుపరుస్తున్న అభయహస్తం, ఆరు గ్యారంటీల పథకాలు యువత నైపుణ్యం కొరకు స్కిల్స్ డెవలప్‌మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి పథకాలు ప్రవేశపెట్టారని గ్రామప్రజలకు తమ ఆటపాటల ప్రదర్శనలతో చైతన్యం పరిచారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారుల టీమ్ లీడర్ పిన్నింటి రత్నం, అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, కేమిడి కనకరాజు, బానోత్ గణేష్, పన్నీరు శ్రీనివాస్, అనపర్తి స్వప్న, చెదిరి పద్మ, రంజాన్ బీ, సల్ల చామంతి, సల్ల మమత, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు దుర్గాప్రసాద్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండలంలోని చెన్నూరు మహర్షి విద్యా మందిర్ లో 9వ తరగతి చదువుతున్న రావుల దుర్గా ప్రసాద్ 14వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ జీ. నరేందర్‌రెడ్డి, హెచ్ఎం వెంకటాచారి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ మెదక్ జిల్లా మాసాయిపేటలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు దుర్గాప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ దుర్గాప్రసాద్ను అభినందించారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తహసిల్దార్ ఎస్‌టి.ప్రకాశ్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 23,24 తేదీల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం -2025 నిర్వహిస్తున్నామని అర్హులైన మండల ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. 18ఏళ్లు నిండిన, నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6, జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి ఫారం-7, ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి ఫారం-8లను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌ఓలు అందించాలన్నారు.

ఘనంగా ఎల్లమ్మ-పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక వివర్స్ కాలనీలో నిర్మించిన ఆలయంలో ఈనెల 18, 19, 20 తేదీల్లో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ మూడు రోజులపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు, భగవద్గీత పారాయణం నిర్వహించారు. 21న ఒగ్గు కళాకారులు ఎల్లయ్య శ్రీనివాస్ లతో అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. 22న అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధనందగిరిస్వామి, శివానందస్వామి, వినోద శర్మ స్వామి, విగ్రహ దాతలు నల్లరేణుక, రచ్చ సత్యనారాయణ, శివకుమార్, రచ్చ నరేష్ తోపాటు శ్రీరామ్‌శ్రీనివాస్ దంపతులు, బిట్లదు, కూరపాటి బాలాజీ, బొంతపల్లి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి,బుచ్చిరెడ్డి,కాలనీవాసులు ఎనగందుల వెంకటేష్, తోరణాల యాదగిరి, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల హైవై లైట్ల పనులు పునఃప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘణపురం



స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో త్వరితిగతిన పూర్తి కానున్న పనులు శుక్రవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో నేషనల్ హైవే అధికారులు సందర్శించి పరిశీలించారు. గత కొన్ని నెలలుగా రోడ్డు మధ్యలో ఉన్న హైమాస్ట్ లైట్లు పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురి అవుతున్నందున నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నేషనల్ హైవే అధికారులతో మాట్లాడడంతో డిప్యూటీ ఈఈ రాజరం, ఎఈఈ స్వప్న, ప్రాజెక్ట్ మేనజర్ రాంకుమార్ గ్రామంలో పర్యవేక్షించి శుక్రవారం పనులు ప్రారంభించి 10రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు.

మహా పూర్ణాహుతి కార్యక్రమం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని జీడికల్ శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్ర స్వామి దేవస్థానం ఈనెల 14 నుండి 27వరకు నిర్వహించబడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలు వంశీ, రాములు, దేవస్థానం చైర్మన్ మూర్తి, డైరెక్టర్స్ శ్రీశైలం, వెంకటేష్, అర్చకులు భార్గవాచార్యులు, మురళీకృష్ణ, గట్టు శ్రీనివాసాచార్యులు, సిబ్బంది భరత్, మల్లేష్, శంకర్, రమేష్, రమేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

క్షణిక ఆనందం కోసం జీవితాలను పాడుచేసుకోవద్దు

నవతెలంగాణ-జనగామ



యువత క్షణిక ఆనందం కోసం మాదక ద్రవ్యాలను తీసుకొని తమ జీవితాలను పాడు చేసుకోవద్దని డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు, నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావులు అన్నారు. మాదక ద్రవ్యాలు లేని సమాజ స్థాపన లక్ష్యంగా శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్, జనగామ తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, నెహ్రూ యువకేంద్రంజిల్లా అధికారి జిల్లా ఆరోగ్యశాఖ డిఎంహెచ్ఓ మల్లికార్జునరావులు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు, సైకియాట్రిస్ట్ సిద్దార్థ రెడ్డి, నికిత ఫిజికాలజిస్ట్ వక్తలు మాట్లాడారు. యువత మాదకద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువతతోపాటు విద్యార్థుల జీవితాలలో ఎలాంటి అనర్థాలు జరుగుతాయో వివరించారు. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని సూచించారు.

మాదకద్రవ్యాలు ఒకసారి అలవాటైతే అది వ్యసనం గా మారుతుందన్నారు. మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. త మ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెం బర్‌కు, హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువతను కోరారు. అ నంతరం పాల్గొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో నెహ్రూయువ కేంద్ర అధికారి బానొతుదేవీలాల్, మాజీ వాలంటీర్ రాజేందర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అన్వేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడు రోజుల్లో నర్సింగ్ కళాశాల పనులు పూర్తి కావాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నర్సింగ్ కాలేజీకి భవన నిర్మాణ రిపేరు పనులను పరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశించారు. రూ.23 కోట్లతో జనగామ జిల్లాకి ప్రభుత్వ నర్సింగ్‌కళాశాల మంజూరైన విషయం విధితమే. ధర్మకంచ లోని దళిత బాలికల వసతి గృహ సముదాయంలోని పైఅంతుస్తును నర్సింగ్ కాలేజ్‌కి కేటాయించిన నేపథ్యంలో దానికి సంబంధించి జరుగుతున్న మరమ్మతుల పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తుల పనులు అన్ని పక్కాగా జరగాలన్నారు. వారం రోజుల్లో పనులన్నీ పూర్తి కావాలన్నారు. తరగతి గదుల్లో ఉండాలిసిన చైర్స్, ఫర్నిచర్, ఫాన్స్ తదితర అన్ని సదుపాయాలు సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. వాష్ రూమ్స్, కిచెన్ రూమ్ లలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే గదులన్నింటికి పెయింటింగ్ కూడా వేపించామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మున్సిపాలిటీ డిఈ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అభద్రతా భావాన్ని విడనాడాలి : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ

దివ్యాంగులు ఆత్మనూన్యతా భావాన్ని విడనాడాలని, పాజిటివ్ దృక్పథంతో సమాజంలో ముందు అడుగేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం ధర్మకంచ మినీస్టే డియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడలను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. రన్నింగ్, షార్ట్‌పుట్, క్యారమ్స్, చెస్ వంటి క్రీడలు ఏర్పాటు చేయడమే కాక అందులో పాల్గొని దివ్యాంగులకు స్ఫూర్తిని కలిగించారు. షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగత్వం అనేది శరీరానికే గాని, మనసుకు కాదన్నారు. ఏ రంగంలోనైనా మనసుపెట్టి పనిచేస్తే విజయం సాధిస్తామన్నారు. దివ్యాంగులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలని, పాజిటివ్ దక్పథంతో సమాజంలో ముందడుగు వేయాలన్నారు. ప్రభుత్వ పరంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనాలని తోటిదివ్యాంగులను చైతన్యవంతులను చేయాలన్నారు. దివ్యాంగులు దైవస్వరూపులని, వికలాంగులమన్న భావనవిడనాడి ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాశిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా యువజన క్రీడల అధి కారి వెంకటొరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయు లు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

నవతెలంగాణ-జనగామ



సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభలు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 27, 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షు లుగా రాపర్తిరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం.కనుకరెడ్డి, కోశా ధికారి మునిగల రమేష్, ఉపాధ్యక్షులుగా సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, బోట్ల శేఖర్, సహాయ కార్యదర్శులుగా బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందునాయక్,పుత్కనూరి ఉపేందర్, బొడ్డు వెంకటేష్, బోడ నరేందర్, పొదల నాగరాజు, కొడెపాక యాకయ్య,చిట్యాలసోమన్న,ఎండి.షబానా, ఎండి హజారుద్దీన్, ప్యాట్రన్స్‌గా జిల్లాలోని మండల కార్యదర్శిలు, మాజీ పార్టీ ప్రజాప్రతిని ధులు, కమిటీ సభ్యులుగా జిల్లాలోని అన్ని మండలాల కమిటీసభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, జిల్లాలోని మొత్తం శాఖా కార్యదర్శులతో కలిపి 300 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని కనకారెడ్డి తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఈ.అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, మునిగల రమేష్, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, కోడెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జనగామజిల్లా తొలి జెడ్పీచైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా మొదటి అధ్యక్షులు, దివంగత నేత పాగాల సంపత్‌రెడ్డి ఆశయాలకు అనుగు ణంగా ఉద్యమించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో పాగాల సంపత్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి సుజాత, కూతురు సంజనా రెడ్డి, సోదరులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి సంపత్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, ఎస్సీసెల్ కమీషన్ రాష్ట్ర మాజీ సభ్యులు గాంధీనాయక్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షులు బెలిదే వెంకన్నగుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, మాజీ జడ్పీటిసి సరిత, నాయకులు డాక్టర్ సుగుణాకర్‌రాజు, ప్రేమలతారెడ్డి, ఆకుల కుమార్, మారేపల్లి శ్యాంరెడ్డి, క్రిష్ణమోహన్‌రెడ్డి, ఇనుగాల నర్సింహరెడ్డి, మామిడాల లింగారెడ్డి, మనోజ్‌రెడ్డి, ఇల్లందుల సుదర్శన్, గన్ను నర్సింహులు, జనగామ యాదగిరి, సెవెల్లి సంపత్, వారాల రమేష్‌యాదవ్, ఉద్దేమారి రాజ్‌కుమార్, సూర్యనారాయణ, ఎడ్లశ్రీను, రంగు రవి, కొమురయ్య, యాకుబ్, అస్సద్,సాయిరెడ్డి, రఘు, ఎడ్ల బాలరాజు, మహేష్, రమేష్ నాయక్, రవి యాదవ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పకడ్బందీగా అమలు

పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిరంతర పర్యవేక్షణ

విద్యాశాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకంపై తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలు స్కూల్ కాంప్లెక్స్ హెడమాస్టర్లు, సంక్షేమ పాఠశాలల ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వంట పాత్రలను పరిశుభ్రం చేయడం, కూరగాయల శుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాజా కూరగాయలనే వాడాలని, వంట వండే ప్రదేశము అలాగే విద్యార్థులకు వడ్డించేటువంటి ప్రదేశం కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంఈవోలు స్కూల్ కాంప్లెక్స్‌హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు కమిటీలను రూపొందించుకొని వెంటనేఅమలుపరచాలన్నారు.ప్రతీపాఠశాలను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, రెసిడెన్షియల్ పద్దతిలో నడుస్తున్న పాఠశాలలన్నీ కూడా అన్నిపూటలా విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. బియ్యం, పప్పు దినుసులు, కూరగాయల నిల్వ ఉంచే విధానం తెలియ జేయాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ నర్మెట్ట మండల కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర బాలికల మోడల్ హై స్కూల్ ను సందర్శించి భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహార పరిశుభ్రతలో ఉన్నతాధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అదరపు కలెక్టరు వెంట తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకుని ఇబ్బందులకు గురిచేసి, ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలనడం బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కొలిపాక సతీష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో చేయని అభివద్దిని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో చేయడం సంతోషకరమన్నారు. అప్పుల్లోకి తెచ్చిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నోపాట్లు పడుతున్నారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా పాలనతో ముందుకు సాగుతున్న బడుగు బలహీనర్గాల పార్టీ, ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.

ఉపాధ్యాయ ఓటరు జాబితా ప్రకటన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం డ్రాఫ్ట్ ఓటరు జాబితా ను శనివారం ప్రచురిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తెలిపారు. ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండలపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్‌స్టేషన్ల వద్దపరిశీలనకోసం అందు బాటులో పెట్టనున్నట్లు తెలియజేశారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు తమ వివరాలను పరిశీలించి, అవసరమైతే ఈనెల 23 నుండి డిసెంబర్ 9 వరకు సంబంధిత అధికారుల వద్ద, అభ్యంతరాలు లేదా క్లెయిమ్స్ దాఖలు చేయవచ్చన్నారు. తుది ఓటరు జాబితాను 30.12.2024 న ప్రచురణ ప్రకటిస్తారన్నారు. అందుకుగాను ఉపాధ్యాయులు ఈ సమయ వ్యవధిలో తమ వివరాలు ఖచ్చితంగా సరిచూసుకోవాలని కలెక్టర్ అన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి





మండలంలోని ఈరవెన్నుకు చెందిన సట్ల ఉప్పలయ్య ఇటీవలే మృతిచెందడంతో వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మొ లుగూరి యాకయ్యగౌడ్ శుక్రవారంఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి 50 కిలోల బియ్యాన్ని మృతుడి కుటుంబ సభ్యులు సట్ల మహేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చితురాలఎల్లయ్య, జమాలద్దీన్, శ్రీపాద సోమేశ్వరచారి,బెల్లి బాలరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దల యాక సోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, సునీల్ మహాజన్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎండి యాకూబ్ పాషా, భూమ రుసేందర్, బెల్లి బాలరాజు, మహమ్మద్ జమాలద్దీన్, గజ్జి రాజు, గూడూరు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ...

మండలంలోని ఈరవెన్ను ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి, ఫోటోగ్రాఫర్ సట్ల మహేందర్‌కు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వ ర్యంలో శుక్రవారం ఫోటోగ్రాఫర్ల సంఘం రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షులు పట్వారి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాపోలు రాంబాబు, కార్యదర్శి గజ్జి రాజు, గౌరవ అధ్యక్షుడు ఎడవల్లి వెంకన్న,బెల్లి బాలరాజు, ఎండీ పాషా, చిలువేరు మహేష్ ఆక్కల రమణశ్రీ, కాకర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అదానిని అరెస్టుచేసి దేశ ప్రతిష్టను కాపాడాలి

నవతెలంగాణ-జనగామ



ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్టను దెబ్బతీసిన ప్రధానమంత్రి మోడీ స్నేహితుడైన ఆదానిని వెంటనే అరెస్టు చేసి భారతదేశ పరువును కాపాడా లని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లోరావుల సదానందం అధ్యక్షతన జరిగిన సిపిఐ జనగామ జిల్లా సమితి సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోని గుజరాత్ కు చెందిన ప్రపంచంలోనే అత్యంత కుబేరుడుగా మారిన, దేశ ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సన్నిహితుడు, దేశ సంపదను కొల్లగొట్టిన ఆదాని గురించి పట్టించుకోని పీఎం చర్యల వల్లనే ఇటు వంటి నేరాలకు పాల్పడడం జరగుతుందన్నారు. గౌతమ్ ఆదాని ఏమి చేసిన అన్ని చర్యలకు ప్రధానమంత్రి సహకరించడమే కాకుండా బ్యాంకుల్లో కూడా ఇటీవలనే రూ.12వేల కోట్ల రుణాలు మాఫీ చేయడం వంటి చర్యలతో అదానీ ఆగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. ప్రపంచ దేశాలలో సైతం దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా లంచాలు ఇవ్వడం వరకు దిగజారిన విషయం బయటపడడం సిగ్గుచేటు అన్నారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలుపాతూరి సుగుణమ్మ జిల్లా సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు సొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, పాతూరి ప్రశాంత్, నీల కనకయ్య, సముద్రాల రాజు, చింతకింది అరుణ, గుగులోతు సఖి, గుర్రం మధు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు కొండంత అండ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

మాట ఇస్తే ప్రాణాలు ఇచ్చినట్లే

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. తనను నమ్ముకున్న వారి కోసం ఇంతవరకైనా వెళ్లి పనులను చక్కబెడుతున్నారు. ప్రతాపన్న మాట ఇచ్చారంటే ప్రాణాలు ఇచ్చినట్టే అని కార్యకర్తల్లో నమ్మకాన్ని నింపారు. పార్టీలో కొంతమంది ఆయన పరోక్షంలో ఎన్ని నాటకాలు ఆడనా ఆయన తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారు. ఇటీవల భర్తీఅయిన జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకం విషయంలో ఆయన అంటే ఏమిటో అందరికీ అర్థమైంది. ఎవరు ఎన్ని రకాలుగా ప్రత్యక్షంగా,పరోక్షంగా ఆరోపణలు చేసినప్పటికీ ఆయన అవేవి పట్టించుకోకుండా తనను నమ్ముకున్న కార్యకర్తకే పదవినిచ్చి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని చెప్పకనే చెప్పారు. శాసనసభ్యులుగా, జెడ్పిటిసిగా ఉన్న సమయంలో కూడా ఆయన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించిన విషయము జనగామ ప్రాంతంతోపాటు పాతచేర్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సుపరిచితమే. పార్టీ ప్రారంభించిన కాలంలో టిఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్‌లో ఆయన కీలకనేతగా ఎదిగారు. అప్పటి టిఆర్ఎస్ మనుగడ కోసం ఆయన ఇతోధికం గా సాయం అందించారు. బిఆర్ఎస్ ఆవిర్భావ సమయములో 2001లో వచ్చిన స్థానికసంస్థల ఎన్నికలలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నర్మెట్ట జెడ్పిటిసిగా ఆ పార్టీ నుండి గెలుపొందారు. అక్కడ జెడ్పిటిసిగా కొనసాగుతున్న సమయంలోనే 2004 ఏప్రిల్ 20న జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో ఆయన చేర్యాల నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారు. సిట్టింగ్ స్థానం అయినప్పటికీ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల పొత్తులో భాగంగా ఆ స్థానాన్ని వదులుకోవాల్సివచ్చింది. 2008లో జరిగిన ఉపఎన్నికల్లో మరో సారి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల వైశాలి పై ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే.

2009 సాధారణ శాసనసభ ఎన్నికల నాటికి పాత చేర్యాల నియోజకవర్గం కనుమరుగైపోయింది. చేర్యాల నియోజకవర్గంలోని ప్రాంతాన్ని కలుపుకొని జనగామ కొత్త నియోజకవర్గం ఆవిష్కృతమైంది. 2019 ఎన్నికల్లో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నాల లక్ష్మయ్య చేసిన జిమ్మిక్కులతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యారు. ఆ జిమ్మిక్కులపై ప్రతాప్ రెడ్డి హైకోర్టులో పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్నాల లక్ష్మయ్యతో ఢీ అంటే ఢీ అంటూ నిలదొక్కుకున్న విషయం సుస్పష్టం. గత సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికలకంటే ముందు కొద్ది సమయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బాధ్యతలను చేపట్టారు.

ఆ వెంటనే వచ్చిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలో దిగి బీఆర్ఎస్ అభ్యర్థి ఆడిన రాజకీయ చదరంగంలో విజయానికి కొద్ది దూరంలో ఆగిపోయారు. ఆ వెనువెంటనే వచ్చిన లోక్సభ ఎన్నికల్లో అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గంలో అభివృద్ధి బాధ్యత అంతా కొమ్మూరి ప్రతాప్ రెడ్డిదే.

త్వరలో జరగబోయే పంచాయితీ, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని విజయతీరాలను చేరేందుకు ఇప్పటినుండే కార్యకర్తలను, నాయకులను, పార్టీ అబిమానులను ఆయన సమాయాత్తం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
5
శనివారం నవంబర్ 23, 2024 www.navatelangana.com

రాష్ట్రస్థాయి పోటీలకు ముస్తాబవుతున్న 'కల్వల'

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు కల్వల గ్రామంలో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 23, 24,25 జరగనున్న ఈ పోటీలు ఉమ్మడి పది జిల్లాల నుండి సుమారుగా 400మంది క్రీడాకారులు పాల్గొన



నున్నారు. అండర్-19 గట్కా క్రీడలు అండర్-17 నెట్‌బాల్ క్రీడా పోటీలు నిర్వహించ నున్నారని నిర్వాహకులు తెలిపారు. క్రీడల ఏర్పాట్లను ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ గ్రామ పెద్దలు, విద్యావంతులు,ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి పక్కా ప్రణాళికతో ఉండాలని, నిర్వాహకులను కోరారు. ఈ పోటీలను విజయవంతం చేయడానికి గ్రామస్తులు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఆర్ ఏకాంబరం టి. సదానందము, బీడీలు సిహెచ్ ఐలయ్య విజయ్ చందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, సి అర్ పి .ఉదయ్, గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉపాధ్యాయుల వేతనాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల వేతనాల్లో జాప్యం జరుగుతుందని, కొత్త ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్ కేటాయింపు ఆలస్యం గురించి శుక్రవారం మరిపెడ ఎస్‌టిఓకు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్థన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు ఉపాధ్యాయులకు వేతనాలు అందడం లేదని, వేతనాల్లో జాప్యం



జరగడంతోఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు. వేతనాలతో ముడిపడి ఉన్న ప్రాన్ నెంబర్‌ను వెంటనే ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపిటీఫ్ జిల్లా కౌన్సిలర్ వడ్లూరి వేణుగోపాల్, నరసింహులపేట మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, కొంపెల్లి రామయ్య, బూర్గుల యాకన్న పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు రాష్ట్ర ప్రిన్సిపాళ్ల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనందుకు కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పరుశురాములు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థలో అన్ని వర్గాల ఉద్యోగుల హక్కుల సాధన కోసం తన వంతుగా బాధ్యతతో చేయూత నందిస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ కార్యదర్శి చిట్టిబాబు, సీనియర్ అధ్యాపకులు పూర్ణిమ, అరవింద్, శ్రీధర్‌సింగ్, గీత, రమేష్, కృష్ణ, మహేందర్ అనురాధ, సతీష్, దేవేందర్, మమత పాల్గొన్నారు.

బాధితులకు ఆసరాగా సీఎం సహాయనిధి

నవతెలంగాణ-చిన్న గూడూరు

భాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చిన్న గూడూరు గ్రామ అధ్యక్షులు బత్తెం రమేష్ అన్నారు. శుక్రవారం మండలం కేంద్రంలో సిఎం



ఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగేష్, మైనార్టీల అధ్యక్షులు జహంగీర్, ఎస్సీసెల్ అధ్యక్షులు ఆదాం, సీనియర్ నాయకులు గంగారబోయిన శ్రీను, మొగిలి ఎల్లయ్య, రమేష్, వెంకన్న, గాడిపెల్లి అనిల్ పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థం రోడ్ల అభివృద్ధి

మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో ఫార్మేషన్ రోడ్లు అభివృద్ధి చేస్తున్నట్టు తొర్రూర్ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్ద మంగ్య తండాలో ఫార్మేషన్ రోడ్డును ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాటా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి కృషితో పల్లెలను అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాటోత్ రవినాయక్, తండా పార్టీ అధ్యక్షుడు జటోత్ సంతోష్, నాయకులు రాంలాల్ శ్రీను, నంద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పాలనలో జీపీలకు నిధుల కొరత

ఖర్చులకోసం పాత మోటార్ల వేలం

బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండా వెంకన్న

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి గ్రామపంచాయతీలకు నిధుల కొరత ఏర్పడదని గ్రామపంచాయతీలకు డబ్బులు లేక గ్రామంలో ఉన్న పాత మోటర్లు, పాత సామాన్లు వేలం వేసి రోజువారి ఖర్చులు వెళ్లదీసుకుంటున్నారని హరిపిరాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండా వెంకన్న ఆరోపించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామ పంచాయతీ కార్యదర్శులు పెట్టుబడులు పెట్టి వాళ్ళ రోడ్డుమీద పడ్డ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ ఉద్యోగులు పెట్టుబడి పెట్టి



గ్రామ అవసరాలు వెళ్లదీస్తున్నారని అన్నారు. దొంగ హామీలతో ఏర్పడ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీలకు నిధులు సర్దుబాటు చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని, మాజీ మంత్రి దయాకర్‌రావు చేసిన అభివద్ధి ఇప్పటికీ గ్రామాల్లో కనిపిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురళి మాజీ వార్డ్ మెంబర్ తోట మురళి, వల్లపు ఐలోను, పిఎసిఎస్ డైరెక్టర్ లింగయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు ఎస్కే పాషా, యూత్ నాయకులు సురేష్, రమేషు, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని వెంకటాపురం కిష్టా తండాలో గల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని,ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని సూచించారు.



పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకుని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల వెంకటాపురం, కిష్టా తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహంలో ప్రత్యేకాధికారి తనిఖీ

కలుషిత నీటితో ఎలర్జీ వస్తుందని విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-దంతాలపల్లి



మండల కేంద్రంలోని గిరిజన సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని మండల ప్రత్యేక అధికారి బానోతు వీరన్న శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో మధ్యాహ్న భోజనం, తాగునీరు, బాత్‌రూం, మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్లో కనీసం మౌలిక సౌకర్యాలు లేవని, భోజనం సరిగా ఉడకడం లేదని, రోజుకు ఒకే కూరతో తింటున్నామని ప్రత్యేకాధికారికి విన్నవించుకున్నారు. స్నానాలు చేయడానికి కాలుష్యత నీటినే వాడటంతో ఎలర్జీ వస్తుందని తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్పందించిన ప్రత్యేకాధికారి వీరన్న వాటర్ ట్యాంక్‌ను సిబ్బందితో శుభ్రపరచి విద్యార్థులు వాడుకునేందుకు శుద్ధమైన నీటిని అందించాలని సూచించారు.

కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

26న నిరసనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జరిగే నిరసనలను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కాసు మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్‌శక్తులే ప్రయోజనం పొందుతు న్నాయని, కార్మికులకు, రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం పొందడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కులు అగమ్యగోచరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాలలో కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను రద్దు చేసి పన్నెండు గంటల పని దినాన్ని అమలులోకి తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు యాభై శాతం అదనంగా జోడించి అమలు చేయాలని,



రుణమాఫీ చట్టం చేయాలని పోరాటాలు చేస్తున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు, పెన్షన్ పది వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, స్కీం వర్కర్ల, వివిధ రంగాల కార్మికుల, రైతుల, శ్రామికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లాలో మండల, గ్రామ స్థాయిలో విసతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దుండి వీరన్న, పోతుగంటి మల్లయ్య, ద్వారా స్నేహబిందు, బెస్త సంపూర్ణ, జల్లే జయరాజు, వల్లాల వెంకన్న, దాసరి మల్లేశం, జమ్ముల శ్రీను, కొండా ఉప్పలయ్య, వెలిశాల సుధాకర్, వెన్ను మోహన్ పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

రాష్ట్రంలో గ్రామీణ పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర మహేష్, వంగూరు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్, బాణాల రాజన్న, చేపూరి గణేష్, సహాయ కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు గొడిశాల వెంకన్న, తేలూరి వీరభద్రం, కుంట రామకృష్ణ, బోర స్వామి, బ్రహ్మచారి, సురేష్, యాకోబు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్/ నెల్లికుదురు : ప్రజా వ్యతిరేక చట్టాలను అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను రద్దు పరచాలని ఉద్దేశంతో ఈ నెల 26న మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలని ప్రజా సంఘాలు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా నెల్లికుదురు మండ లంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న మాట్లాడారు. సమా వేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు, జిల్లా రైతు సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, రేసనపల్లి నవీన్, చిర్ర సత్యనారాయణ, బిక్షపతి, ఇరుగు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్ నమోదు చేయాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్

నవతెలంగాణ-మరిపెడ

ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం మరిపెడ మండలం తండాధర్మారం, పురుషోత్తమాయగూడెం, అబ్బాయి పాలెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. రోజువారి ధాన్యం కొనుగోలు, రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం కేంద్రాలను నిర్వహించాలని, అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.



మరిపెడ ఎంపీడీవో కార్యాలయం, మోడల్‌స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్, మరిపెడ మండల కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ స్కూల్‌లలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రికార్డుల డాటా ఎంట్రీని పరిశీలించారు. సిబ్బంది జాగ్రత్తగా ఎంటర్ చేయాలని, ప్రజాపాలనలో దరఖాస్తుల ఎంట్రీలో జరిగిన తప్పులు మళ్లీ పునరావృతం కావద్దన్నారు. ఇప్పటికే శిక్షణ పొందిన డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఎంట్రీ జరుగుతుందని తెలిపారు, క్షేత్రస్థాయిలో స్వీకరించిన వివరాల నమోదును తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో పురుషోత్తం, మరిపెడ తహసిల్దార్ సైదులు, ఎంపీడీవో విజయ, ఆర్ఐ శరత్‌చంద్ర, ఎంపీఓ ధరావత్ సోమ్లనాయక్, కార్యాలయ సూపరింటెంట్ యాకూబ్, పిఎసిఎస్ సీఈవో నగేష్, ఏపీఎం రాములు ఉన్నారు.

అపరిచితులతో లైంగిక సంపర్కం ప్రమాదం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అపరిచితులతో లైంగిక సంపర్కం ప్రమాదమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. పూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్‌ఐవి, సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని, కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక లయన్స్ క్లబ్‌లో జరిగిన అన్ని శాఖల సమన్వయ సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. హెచ్‌ఐవి లేదా సుఖవ్యాధుల



బారిన పడే ప్రమాదం ఉన్నవారు లేదా హెచ్‌ఐవి నెగటివ్‌గా ఉన్నప్పటికీ హెచ్‌ఐవి లేదా లైంగిక సుఖ వ్యాధులు దారి తీసే ప్రమాదకర ప్రవర్తన పద్ధతులు పాటించేవారు ఈ వ్యాధుల బారిన పడకుండా నెగటివ్ గానే ఉండేందుకు అవసరమైన సేవలు అందించడమే సంపూర్ణ సురక్ష కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ఇప్పటినుండి హెచ్‌ఐవి స్క్రీనింగ్ అవసరమైన వారికి చేయవలసి ఉంటుందని దాని కచ్చితత్వం కోసం సంపూర్ణ సురక్ష కేంద్రానికి తీసుకువచ్చి నిర్ధారించాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నితీష్, ఏ ఆర్ టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేందర్, డైక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుమతి, హెచ్‌ఐవి ఎయిడ్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, ఇన్చార్జి డిపిహెచ్‌ఎన్ఓ మంగమ్మ పాల్గొన్నారు.

డిసెంబర్ 1న యూటీఎఫ్ 5వ మహాసభలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా 5వ మహాసభ డిసెంబర్ 1న కురవి మండలం కేంద్రంలోని వీరాభద్ర ఫంక్షన్‌హాల్లో నిర్వహించ నున్నట్టు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిఅపరు. రోజామేరీ అధ్యక్షతన కేసముద్రం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా మహాసభలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థి తులు, బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులు సమస్యలపై, వివిధ విద్యా రంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యా చరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభలో



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని అమలు చేయొద్దని, 1,2 తరగతులను అంగన్వాడీలో కలుపవద్దని, పూర్వ ప్రాథమిక విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెనుషాపంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. జిఓ 317 లో స్థానికత కోల్పోయిన వారిని కమిటీలా పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే వారిని వారి స్థానిక జిల్లాకు బదిలీ చేయాలనీ, కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాని అన్నారు.ఈ మహాసభలో మండల జిల్లా కార్యదర్శి డి హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి బి భద్రు నాయక్, ఉపాధ్యాయులు ఎం వెంకట్, ఎస్కె నిజామియా, భద్రాసింగ్, టి కళ్యాణ్, మధు, నాగరాజు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ

ఇబ్బందులు పడుతున్న పాఠకులు, విద్యార్థులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మపురం గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రామ గ్రంథాలయాన్నిఅంగన్వాడి సెంటర్‌గా మార్చారని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డోనక దర్గయ్య, అమ్మపురం గ్రామం నిరుద్యోగులు, విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేండ్ల క్రితం నిర్మించిన అమ్మపురం గ్రామ గ్రంథాలయం విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడాలని నోటిఫికేషన్లకు అప్లై చేసిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయంలో ఉంటాయని తెలిపారు. చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని



గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే ఆ గ్రంథాలయాన్ని విద్యార్థులకు, నిరుద్యోగులకు చదువుకున్న వారికి ఉపయోగపడకుండా గ్రంథాలయంలోని పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, టేబుల్స్ అన్ని పక్కకు నెట్టి అట్టి గ్రంథాలయాన్ని అంగన్వాడి సెంటర్‌గా మార్చడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అమ్మపురంలో నిరుద్యోగుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రంథాలయంలో ఉండవలసిన మెటీరియల్స్ ఎక్యుప్మెంట్స్ ఏర్పాటు చేసి ఓపెనింగ్ చేయకుండా ఉండడం వలన మాజీ గ్రామ సర్పంచ్ గ్రంథాలయంలో అంగన్వాడీ పెట్టుకోమని చెప్పాడం వలన గ్రంథాలయంలో ఉన్న స్టడీ మెటీరియల్స్ అన్ని పక్కకు నెట్టు వేసి ఒక అంగన్వాడి సెంటర్ గా మార్చారని స్థానికులు తెలిపారు. అంగన్వాడి సెంటర్ పక్కన మూడు రూములు నిర్మించి వధాగా వదిలేశారని, వాటిని గ్రంథాలయాన్ని కలిపి పెద్ద గ్రంథాలయంగా చేసి అమ్మపురం గ్రామంలో ఉండే విద్యార్థులు యువత నిరుద్యోగులు ఉపయో గించుకొని ప్రతిరోజు గ్రంథాలయంలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో డొనక రాజు, బి ఏకాంబరం, జి శీను, కళ్యాణి శీను, మస్తాన్, పస్తం సైదులు, కడియం శీను, రేకొండ సుధాకర్, రజనీకాంత్, జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు ఐక్యంగా ఉద్యమించాలి

జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల ముందు కాంగ్రెస్ గొల్ల కురుమలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కిరణ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం జి.ఎం .పి.ఎస్ మహబూబాబాద్ జిల్లా



కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా గొల్లకురుమల కుటుంబాలకు గొర్రెలకు బదులుగా రెండు లక్షల రూపాయలతో నగదు బదిలీ చేస్తామన్న హామీని నెరవేర్చలేదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. అవినీతి రహిత నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ కార్యక్రమం వెంటనే చేపట్టాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెల మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలి సబ్సిడీ మీద జీవాలకు దానా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గొర్రెల మేకల సహకార సంఘాల గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలి జిల్లా యూనియన్లుగా విడగొట్టి జిల్లా యూనియన్ ఏర్పాటు చేయాన్నారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో జిఎంపిఎస్ అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, జిల్లా నాయకులు గంద్రకోటి కుమార్, గుదే రమేష్, చిన్నబోయిన అశోక్, దేవన బోయిన మల్లేష్, అనంతారం సొసైటీ అధ్యక్షులు కోడి మురళి యాదవ్, రేఖ దేవేందర్, అశోక్ యాదవ్, బట్టు శేఖర్ , కొంపల్లి వీరన్న, ఆమడగాని దామోదర్, మానక శీను, గుండ్ల రామచంద్రు కేశబోయిన వెంకన్న, చిత్తారి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

సంస్కృతిక రంగంలో వర్గ పోరాటాలు నిర్వహించాలని ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా నిర్మాణ బాధ్యులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య కళాకారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం పెరుమాండ్ల జగన్నాథ్ భవన్‌లో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు అలవాల రామకృష్ణ



అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ కళాకారులు తమ కలల ద్వారా పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.వర్గ పోరాటాలను ఉధృతం చేయడం వల్ల సమాజంలో గుణాత్మకమైన మార్పులు జరుగుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, మచ్చ వెంకన్న, బోర స్వామి, నాగరాజు, మన్నెం మల్లేష్, దగ్గుపాటి ఎల్లమ్మ, వడ్డూరి నరేందర్, ఉప్పలయ్య, రాజు పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మార్తనేని పాపారావు

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి నూతన మండలంగా ఏర్పడి రెండేండ్లు అవుతున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం, నేటి ప్రజా ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మార్తనేని పారావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం ఇనుగుర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో రాస్తారోకో



నిర్వహించినారు.ఈ సందర్భంగా మార్తినేని పాపారావు, గొడిశాల వెంకన్న పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి ఇనుగుర్తి మండల కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని, కానీ గత ప్రభుత్వం ఒక్క ఇనుగుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ మాత్రమే నెలకొల్పారు. మిగతా ప్రభుత్వ కార్యాలయాలు విస్మరించారని, దీంతో మండల ప్రజానీకం, రైతులు ప్రభుత్వ కార్యాలయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, గ్రామ శాఖ సభ్యులు గంజి సంజీవరెడ్డి, బండి సత్యం, మట్టపల్లి నరసయ్య ,సుంకరి చెన్నయ్య, పేశెట్టి ఉప్పలయ్య, బూర సాయిలు, ఆవుల ఉప్పలయ్య, తోట యాకమ్మ, ఎస్కే అమీర్, ఆరెపల్లి రాజు, సట్ల సోమయ్య పాలబోయిన హరీష్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని వివేకవర్ధిని విద్యార్థులు చెకుముకి పోటీలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన హర్సియా, ఓం సాయి, లోకేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాకాంతంగౌడ్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో



నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికవడమే కాకుండా జిల్లాలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు 33/40 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండటం విశేషం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను చెకుముకి పరీక్షకు సిద్ధం చేసిన సైన్సు ఉపాధ్యాయులు హఫీజ్ పాషా, సుభాష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ- దంతాలపల్లి

కుల గనన కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రాసెస్‌లో ఎలాంటి తప్పులు దొరలకుండా చూడాలని ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే డేటా ఎంట్రీ ప్రాసెస్‌ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి అప్సర్ పాషా ఉన్నారు.

రైతులు నారుమళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుతం యాసంగి వరి నారుమళ్లు వేసే రైతులు చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు.మండలంలోని పలు ప్రాంతాల్లో యాసంగి వరి పంటల కోసం రైతులు వేస్తున్న నారుమళ్ళను శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.చలి ప్రభావంతో నారు ఎదగక పోవటం,ఆకులు పసుపు రంగులోకి మారడం, కొన్నిసార్లు చనిపోవడం జరుగుతుందని చెప్పారు. సాయంత్రం సమయంలో నారుమళ్ళలో నీరు తీసేసి, పగటిపూట వెచ్చని నీరు పెట్టాలని,సాయంత్రం ఒక అడుగు ఎత్తులో ఎదురు బొంగులు అమర్చి దాని మీద సన్నటి ప్లాస్టిక్ పట్టాతో నారుమడి మీద కప్పి, మరుసటి రోజు తీసి వేస్తూ ఉండాలని చెప్పారు.జింక్ లోపం వలన ఆకుల పై తుప్పు మచ్చలు ఏర్పడితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని,నారు చల్లే ముందు కార్బండిజమ్ దమ్ము నారు మడి లో ఒక్క కేజీ విత్తనానికి ఒక్క గ్రాము కలిపి విత్తన శుద్ధి చేయడం ద్వారా విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఈవో కిరణ్, రైతులు శీలం శెట్టి రమేష్, సర్వయ్య ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం కోసమే సమీకృత గురుకులాల ఏర్పాటు

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్

నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం చేసేందుకే సమీకృత గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, సమీకృత గురుకులల స్కిల్ యూనివర్సిటీ ఎవరి ప్రయో జనాల కోసం అని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు. శుక్రవారం గూడూరు మండలంలో టిపిటిఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమా వేశం మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై మాట్లాడుతూ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మిస్తారని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలల పునరుద్ధరణ ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారంలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని, పోషక విలువలకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక మెనూ ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాసర ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా 57ఎకరాల్లో రూ.100కోట్లతో స్కిల్ యూనివర్సిటీ పేరిట కొత్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం పెట్టుబడిదారులకు మేలు చేయడమేనని విమర్శించారు. తెలంగాణ ప్రాంతంలో చారిత్రక ప్రసిద్ధి చెందిన ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో మిగులు అధ్యాపక పోస్టులను నింపకపోవడం, అందులో చదివే గ్రామీణ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈక, ఆదినారాయణ, శ్రీనివాస్, మేడ జగ్గయ్య, కొత్తగూడ మండల శాఖ అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం తొర్రూరు పిఎసిఎస్ సెంటర్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్‌తో కలిసి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షే మమే ధ్యేయంగా ప్రజా ప్రభు త్వం ముందుకు పోతుంద న్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బీ వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సొంటి రెడ్డి సంధ్యారాణి,సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్

నవతెలంగాణ-దంతాలపల్లి

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండ లంలోని పెద్ద ముప్పారం, రామం జపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. గోనె సంచులు, సకాలంలో ధాన్యం తరలించడానికి లారీలు, ధాన్యం తూకం వేయడానికి కాంటాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి..

-పివైఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగన్న

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రయివేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి కందాల రంగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రగతి శీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కంధాల రంగన్న ఆధ్వర్యంలో సర్వే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగన్న మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవటంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తున్నారని, దీన్ని ఆసరా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇష్టరాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా హాస్పిటల్స్ లో ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందంచాలని,ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో జానకి రాములు, ఆనంద్, అశోక్,సాంబయ్య, సాగర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ సమస్యల పరిష్కారం కోసం కృషి

నవతెలంగాణ-గార్ల

చాలీచాలని పనులతో జీవనం సాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నా హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో వివిధ పార్టీలకు చెందిన హమాలీ కార్మికులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి కార్మిక సంఘంలో చేరారు. ఐఎన్‌టీయూసీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీలో జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

సర్వేలో భాగంగా డేటా ఎంట్రీ నమోదులో అధికారులు, కంప్యూటర్ ఆపరేట్ లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో నర్మదా అన్నారు.స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన సామాజిక సర్వే డేటా ఎంట్రీ ని సిఈవో నర్మదా, డిపివో హరిప్రసాద్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్లు డేటా ఎంట్రీ నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత అధికారులకు, డేటా ఎంట్రి సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిర్ణీత గడువు లోగా సర్వే పూర్తి చేసేలా,డేటా ఎంట్రీ నమోదు పక్రియ నమోదు పూర్తి చేసేలా మండల అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.



వసతి గహాల్లో అధికారులు తనిఖీలు చేపట్టాలి

విద్యా, వైద్యం, శానిటేషన్ భోజనం పరిశీలించాలి

నిర్లక్ష్యం వహించే వార్డెన్‌లపై చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల్లో మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని, ఆ నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని వసతి గహాల ఇన్చార్జిలతో వసతి గహాల నిర్వహణపై లిఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారిలితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను ప్రతినిత్యం సందర్శిస్తూ జరుగుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న (126) సంక్షేమ గహాల్లో క్రమం తప్పకుండా జరిగే తనిఖీలు నిర్వహించాలన్నారు. వసతి గహాలలో విద్యా వైద్యం పారిశుద్యం భోజనం పరిశీలించాలని, నాణ్యత పాటించేలా చూడాలని ఆదేశించారు. చలికాలం దష్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని సూచించారు, హాస్టల్లో రాత్రి వేళల్లో విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చూడాలని ,పాములు, విష పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారువంటశాలలో సిబ్బంది పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత వార్డెన్లు చూసుకోవాలన్నారు, స్థానాల గదులు, డైనింగ్ హాల్, స్టడీరూమ్స్, మరుగుదొడ్లు, పరిశుభ్రత పాటించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు, మండలాల ప్రత్యేక అధికారులు వసతి గహాల తనిఖీ ఇతర అభివద్ధి పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జెడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, రౌండ్ వాటర్ డిడి వేముల సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిఏఓ విజయ నిర్మల, డిటిడబ్ల్యుఓ సైదా, మండలాల ప్రత్యేక అధికారులందరూ పాల్గొన్నారు.



పంట మార్పిడితో అధిక దిగుబడులు

జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

పంట మార్పిడి తో అధిక ఆదాయం మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో సాగులో వున్న జామ తోటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, మొదలైనవి సాగు చేయాలని సూచించారు. రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.



డాటా ఎంట్రీ సెంటర్ తనిఖీ

మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, జీనుగు మరియన్న శుక్రవారం మండల పరిషత్ అభివద్ధి అధికారి కార్యాలయం, నెల్లికుదురులో ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ సెంటర్‌ను సందర్శించి సామాజిక ఆర్థిక సర్వే డేటా ఎంట్రీని క్షుణ్ణంగా మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

వరి సాగులో నారుమడి కీలకం

చలికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మండల వ్యవసాయాధికారి స్వామి

నవతెలంగాణ-పెద్దవంగర

వరి సాగులో నారుమడి అత్యంత కీలకమని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామినాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వానకాలం ప్రారంభం కావడంతో మండలంలో రైతులు దుక్కులు దున్ని, విత్తనాలు విత్తే పనుల్లో నిమగ్నమయ్యారు. వరి నాట్లు వేసేందుకు నారుమడులను సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే మడుల్లో నారు పోసేందుకు చర్యలు చేపట్టారు. ఈ సీజన్‌లో వరిని సాగుచేస్తున్న రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు, ఎరుపు రంగులోకి మారుతుందని సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. సాయంత్రం వేళలో నారుమడిలో నీరు తీసివేసి, పగటిపూట వెచ్చటి నీరు పెడుతూ ఉండాలన్నారు. రోజు సాయంత్రం ఒక అడుగు ఎత్తులో వెదురు బద్దలు అమర్చి దానిమీద సన్నటి ప్లాస్టిక్ షీట్ లేదా కల్లాల పట్టాలు తో నారుమడి మీద కప్పి మరుసటి రోజు ఉదయం తీసివేయాలన్నారు. జింకు లోపం వలన ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయని, జింకు సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. నారు ఆరోగ్యంగా పెరగడడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియా కి 2 గ్రాముల కార్బెండాజిమ్, మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. కాండం తొలుచు పురుగు బారినుండి కాపాడుకోడానికి కార్బోఫురాన్ 3 జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలన్నారు. చలి తీవ్రత ఎక్కువ ఉండి మంచు తో కూడిన వాతావరణం ఉన్నచో అగ్గి తెగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా ట్రైసైక్లోజాల్ 0.6 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేయాలని రైతులు సూచించారు.



ల్యాబర్తిలో ప్రభుత్వ దారి యథేచ్ఛగా ఆక్రమణ

దారి లేక ప్రజలు ఇబ్బందులు

కెనాల్ ఒడ్డుపై ప్రయాణం

-అధికారులకు తెలిపినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఓ రైతు వ్యవసాయ పొలంలో పాటు పక్కనే ఉన్న లింకు రోడ్డుదారిని సైతం కబ్జా చేశారు. అడిగిన వారిపై దుర్భాషలాడుతున్న ఘటనపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత 50ఏండ్లుగా ఉన్న దారిని క్రమ క్రమంగా జరుపుకుంటూ ఏకంగా దారిని కబ్జా చేసిన సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో జరిగింది. దారి కబ్జాకు ఊరికి కావడంతో రైతులకు గ్రామస్తులకు గత్యంతరం లేని పరిస్థితుల్లో పక్కనే ఉన్న కెనాల్ ఒడ్డు వెంట నడుచుకుంటూ ఇబ్బందులు పడుతున్న తీరుపై "నవ తెలంగాణ" ప్రత్యేక కథనం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో లేబర్తి నుండి డిసి తండా వైపు చెరువు కు ఆనుకొని లింకు రోడ్డు గతంలో 20 లక్షల నిధులతో రోడ్డు మెటల్ రోడ్డు వేశారు కాలమేన రోడ్డు దెబ్బతినగా రోడ్డు పక్కనే ఉన్న ఓరైతు క్రమంగా జరుపుకుంటూ రాత్రికి రాత్రి డోజర్ ద్వారా రోడ్డు నుంచి తన వ్యవసాయ పొలంలో కలుపుకున్నాడు. సుమారు 15గంటలకు పైగా కబ్జాకు గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ దారికి పక్కనే ఎస్సారెస్పీ కెనాల్ కాలువ వెంబడి ఉన్న ఒడ్డు నుంచి వాహనదారులు గ్రామస్తులు, రైతులు నిత్యం డిసి తండా మీదుగా రాయపర్తి వైపు వెళుతూ ఉంటారు. ఎస్ఆర్ఎస్పి కెనాల్ వర్షాకాలంలో చెత్త చెదారం మట్టితో నిండిపోయిన కేనాలి మళ్లీ పూడిక తీసిన మట్టిని ఒడ్డుకు వేస్తుంటారు. అటువైపుగా వెళుతున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నామని బాటసారిలు తెలిపారు. గతంలో ఉన్న దారిని నేలమట్టం చేసి తన పొలంలో కలుపుకుని దారి ఆక్రమణకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకుని రైతుల ఇబ్బందులు తీర్చాలని బాధిత రైతులు గ్రామస్తులు కోరుతున్నారు. నెలల తరబడి ఈ సమస్య పెండింగ్ ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ తీరుపై గ్రామస్తులు రైతులు అడగగా పట్టించుకోకపోవడంతో పాటు అడిగిన వారిపై సంబంధిత రైతు దుర్భాషలాడుతున్నారని గ్రామస్తులు వాపోయారు. ల్యాబర్తి నుంచి డిసి తండా వైపు లింకు రోడ్డుకు గతంలో అనేక సార్లు మరమ్మతు చేశారు ఊర చెరువుకు ఆనుకొని రోడ్డుకు గతంలో బ్రిడ్జి కూడా వేశారు. ఈ రోడ్డుకు రూ.20లక్షలు నిధులు మంజూరి అయ్యాయి. మెటల్ రోడ్డు గతంలో డిసి తండా వరకు రోడ్డు మంజరై ఉంది. సుమారు 15గుంటల కూపయిగా ప్రభుత్వ దారి కబ్జాకు గురైనట్లు రైతులు వాపో యారు. ఈ ఘటనపై ల్యాబర్తి గ్రామస్తులు రైతులు వరంగల్ జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ దారి కబ్జాకు గురైనప్పటికీ ఇంతవరకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత రైతుపై చర్యలు తీసుకుని గతంలో ఉన్నట్లుగానే తమకు దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. రైతుల భూమి కబ్జా చేస్తున్నారని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని కనీసం ప్రభుత్వ దారి కబ్జా ఆయినా పట్టించుకోరా..ఆనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ దారిని రక్షించి, గ్రామస్తులకు రైతులకు న్యాయం చేయాలని ఆనందం, యాకయ్య, దేవేందర్ రావు, సుధాకర్, సుధీర్ రావు, సోమయ్య, కళింగరావు కోరారు.



కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

కుటుంబ సమగ్ర సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ ఎన్యుమరేటర్లకు సూచించారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలో శుక్రవారం గ్రామంలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో సర్వే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ రూపేష్,ఎంపీఓ పాక శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి రఘు, ఎన్యూమరేటర్ రామస్వామి, మంజు భార్గవి,కారోబార్ కరుణాకర్ పాల్గొన్నారు.



అసంపూర్తి మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను డిసెంబర్ 10 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు అధ్యక్షతన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, వాటర్, శానిటేషన్, సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై మాట్లాడారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వాటర్ శానిటేషన్ మిషన్ సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల వినియోగించుకోవాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి మరుగుదొడ్ల నిర్వహణలో ఉన్న ఉత్తమ టాయిలెట్స్‌ను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, మన మరుగుదొడ్లు-మన ఆత్మగౌరవం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఉత్తమ సానిటేషన్ వర్కర్లను గుర్తించి సన్మానించడం జరిగింది. నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకునే వారికి అనుమతి పత్రాలను మంజూరు చేయడం జరిగింది. అనంతరం మరుగుదొడ్ల నిర్వహణ పరిశుభ్రత పై ప్రత్యేక వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఆర్ డి ఓ, ఎస్బిఎం కన్సల్టెంట్ శ్రావణ్, రవికుమార్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీ యువత నుంచి దరఖాస్తు ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ శాఖ, మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యములో, మైనారిటీ యువతకు ముస్లిములు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీయులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిచే నిర్వహించబడుచున్న గ్రూప్-2 సర్వీసెస్ పరీక్ష కొరకు రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించుటకు ఆఫ్ లైన్ దరఖాస్తులు ఆహ్వానించ బడుచున్నవని, ఈ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 29నవంబర్ సాయత్రం 4గంటల వరకు స్వీకరించబడునని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ దరఖాస్తుదారులకు టెస్టు-1 డిసెంబర్, 2,3 తేదీలలో జరుగునని,మాక్ టెస్టు-2 1 డిసెంబర్, 9,10 తేదీలలో ఉదయం 10:30 నుండి 01:00 మధ్యాహ్నం వరకు 2 మధ్యాహ్నం నుండి సాయంత్రం 4:30 వరకు మాక్ టెస్ట్ నిర్వహించబడును తెలిపారు.

పంటల క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ- కురవి

మండలలోని మొగిలిచర్ల గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పంటలను పరిశీలించారు. అనంతరం స్థానిక వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి వ్యవసాయ సాగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిర్చి వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వరి పంట కోసిన అనంతరం కాల్చివేయడం వలన భూమిపై పొరలలో ఎరువుల అవశేషాలు వాటిలో నీటి శాతం కూలిపోయి భూమి గట్టి పడుతుందని అన్నారు, భూమి నిస్సారమవుతుందని పంట సాగు చేసే సమయంలో పొలం దున్నడం కలుపు తీయడం పనులు కష్టమవుతుందని అన్నారు. వరి కోసే సమయంలో నేలకు దగ్గరగా కోత వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల ఏ ఈ ఓ పి రాజేశ్వరి రైతులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నాగేల్లి మోహన్‌రావు అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మరణించగా మృతుడి కుటుంబానికి డివైఎఫ్ఐ, రెడ్ స్టార్ యూత్ కమిటీల అధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి ఎల్ల ప్పుడూ అండగా ఉంటామని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు వంగూరి కొండయ్య, రెడ్ స్టార్ యూత్ స్టీరింగ్ కమిటీ సభ్యులు మందుల వెంకట్, వంగూరి శ్రీనివాస్ వంగూరి వీరభద్రం ఉన్నారు.



పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నవ తెలంగాణ-కొత్తగూడ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ కార్యకర్తల సమావేశం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగినది. ఈ సమావేశానికి హాజరైన తెలం గాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ మాట్లాడుతూ 2016లో జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఉమ్మడి జిల్లాల నుండి జెడ్పి జీపిఎఫ్ కార్యా లయాలు కొత్త జిల్లాలకు మార్చబడినవి. కొత్త జిల్లాలకు మార్చబడిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించిన జెడ్పి జీపిఎఫ్ లోన్స్ గాని, పార్ట్ ఫైనల్స్ గాని, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల జడ్పీ జీపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ గాని ,మార్చి 2024 నుండి నేటి వరకు పదవి విరమణ పొందిన లేదా మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు రావలసిన గ్రాట్యుటీ ,కమ్యూనికేషన్, లీవ్ ఎన్క్యాష్మెంట్, టీఎస్ జీఎల్ఐ ఫైనల్ పేమెంట్స్ ఒక్క నయా పైసా కూడా రాలేదని పదవి విరమణ ఆశతో కూతురు పెళ్లి చేద్దామని, ఇల్లు కట్టుకుందామని ఆశపడిన కుటుంబాలకు దుఃఖమే మిగిలిందని ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రకటించే కరువు భత్య బకాయిలను వెంటనే ప్రకటించి, పిఆర్‌సిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య, మండల అధ్యక్షులు తీగల రమేష్, మేడ నరసింహారావు, కొప్పుల రేనేశ్వర్, ఎల్ రవి, సూర్యనారాయణ, కీర్తిప్రియ, హెల్డి యాదగిరి ఫెడరేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి

నవతెలంగాణ కాశిబుగ్గ

రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న రూ.8500కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర కన్వీనర్ హాకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐఎస్బి ఆధ్వర్యంలో నగరంలోని రంగశాయిపేట జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్బి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రోహిత్ నగర నాయకులు సోహన్, ఇర్ఫాన్, రాజు, సుమన్, నవీన్, మోహన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం నవంబర్ 23, 2024
www.navatelangana.com

రైతులు ధాన్యంలో తాలు లేకుండా చూడాలి

తహసీల్దార్ ఫణికుమార్

నవతెలంగాణ-చెన్నారావుపేట



రైతులు పండించిన వరి ధాన్యంలో తాలు లేకుండా జల్లెడ పట్టాలని ఎమ్మార్వో ఫణి కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో ఫణి కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సహకరించాలన్నారు. ధాన్యం తేమ 15శాతం లోపు ఉండేలా చూసుకోవాలని, తరువాత ప్యాడి క్లీనర్‌లో పోసి జల్లెడ పట్టి తాలు లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన టోకెన్ ఉంటేనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సహకార శాఖ నోడల్ ఆఫీసర్ ఈగ వెంకటేశ్వర్లు, ఏఓ గోపాల్ రెడ్డి, సిఈఓ చిట్టే రవి,సెంటర్ ఇంచార్జి మహమ్మద్ సలీం, సాదు కట్టారెడ్డి,ఆవుల నరేష్, అడుప ప్రదీప్,సిద్ద చిరంజీవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు

నవతెలంగాణ-ఖానాపురం

ఆరుకాలం కష్టించి పండించిన రైతులు దళారుల నమ్మి తమ ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర రాక మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మండల కేంద్రంతో పాటు బుధరావుపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని స్వేచ్ఛగా విక్రయించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. మద్దతు ధరతో పాటు బోనస్ రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నందున ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను హెచ్చరించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, మైనారిటీ సేల్ అధ్యక్షులు ముస్తఫా, మాజీ యూత్ అధ్యక్షులు సాగర్ రావ్, మాజీ ఎంపీటీసీ వేణు, సెంటర్ ఇంచార్జీలు గిరగని నర్సయ్య, చెడిపాక ఉపేందర్,గట్ల సుదర్శన్,సింగు రాజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ లాలు పాషా,మాజీ వార్డ్ మెంబర్ షేక్ చాంద్ పాషా లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

రైతులకు అందుబాటులో గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చంద్రుగొండ, పెద్దకొర్పోలు గ్రామాల్లో గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీసీసీ సభ్యులు సోంటిరెడ్డి రంజిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల సమైఖ్య అధ్యక్షులు లావణ్య, ఏఓ నాగరాజు, ఏపీయం శ్రీనివాస్, ఏఈఓ నవీన్, సీసీ శారధా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల క్యాలెండర్‌ను రూపొందించుట దిశా నిర్దేశం

నవతెలంగాణ-వరంగల్

జిల్లా అభివద్ధిలో 2025 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివద్ధి ఉపాధి పనుల కలందర్ రూపొందించుటకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రజాపాలన విజయోత్సవం 2024 సందర్భంగా నవంబర్ 26న ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసాపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల ఎక్కడైతే అవసరం ఉందో అక్కడ ఆ పనులను ఆయా స్కీం ల ద్వారా చేయించా లని, పంచాయతీరాజ్ నిధుల నుంచి చేయించిన పనులను అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అన్నారు. ఎక్కడై నా నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మండలాలను, గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ గ్రామానికి ఏది అవసరం ఉంటుందో ముందస్తు ప్రణాళికలుతో నివేదికలు తయారుచేసి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవోలు ఏపీవోలకు సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ప్రతి గ్రామం ఒక గంగాదేవిపల్లిగా రూపుదిద్దుకునేలా ప్రణాళికల రూపొందించి పనులు చేసి నట్లయితే హైదరాబాద్ తర్వాత అభివద్ధి చెందిన ప్రాంతంగా గుర్తించ బడుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీ డీవోలను ఎంపీఓ లను ఉద్దేశించి మాట్లాడారు. నవంబర్ 26న పంచాయితీ రాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఇందిరా మహిళ శక్తి, ఉపాధి భరోసా కింద చేప ట్టనున్న వివిధ అభివద్ధి కార్యక్రమంలో భాగంగా మండలాల లోని ప్రతి గ్రామం ని సంద ర్శించి ఏ స్కీముల కింద ఏ పనులు చేపట్టొచ్చు అనే దానిపైన దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పీసీఈఓ రాం రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా ప్రణాళిక అధికారి పాల్గొన్నారు.

నూలు రంగుల సబ్సిడీ నగదు బదిలీ కొనసాగించాలి

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ కాశిబుగ్గ



చేనేత పరిశ్రమ కార్మికులకు నూలు రంగుల సబ్సిడి పథకం నగదు బదిలీ ద్వారా కొనసా గించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనం శాంతారావు, గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న చేనేత కార్మికుల అధ్యయన యాత్ర సందర్భంగా శుక్రవారం కొత్తవాడలోని చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శాంతారావు, మురళీధర్‌లు మాట్లాడుతూ చేనేత సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్ లో రూ. వెయ్యి కోట్లు కేటాయించా లన్నారు. దేశంలో చేనేతది మహెూన్నత చరిత్ర ఉందన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మంది చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వారి ఉపాధిని దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 10న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో " చేనేత అడుగు పేకల" ఆత్మీయ కలయిక జరుగు తుందన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరహరి, హనుమకొండ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య, వృత్తి సంఘాల జిల్లా నాయకులు కంచర్ల కుమారస్వామి, బూర్ల మొండయ్య, కూచన సారయ్య, మిట్టపల్లి స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. వరి ధాన్యం విక్రయంలో రైతులకు బోనస్ ఇస్తున్న సందర్భంగా శుక్రవారం మండలంలోని పెర్కవేడు ఐకెపి కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతులకు రూ.500బోనస్ ఇస్తుండడం గర్వకారణం అన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులు దళారులకు కష్టించి పండించిన ధాన్యాన్ని అడ్డగోలుగా విక్రయించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనసాగించడం సంతోషకరమన్నారు. ధాన్యం విక్రయించిన 48గంటల్లోనే రైతుల ఖాతాల్లో బోనస్‌తో పాటు విక్రయించిన డబ్బులను జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యకులు మాచర్ల ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత, డైరక్టర్ పూలూరు దామోదర్, గోవర్ధన్‌రెడ్డి, ఎనగందుల మురళి, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మచ్చ లక్ష్మి నారాయణ, తీగాలా సాయిలు, బండి కుమార్, రహీమ్, మునవత్ రవి,గడం సుధాకర్, రఫి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దర్లు, లిఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి,లి తో కలిసి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంతమంది రైతులకు డబ్బులు పేమెంట్ చేశారు, అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కేంద్రాలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత ధాన్యం తీసుకోవాలని, కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, ఎలక్ట్రానిక్ మిషన్లు, టార్పలిన్స్, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, లారీలను, హామలిలాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నాయని, అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉంటే ధాన్యం కొనుగోలు ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్. 7995050789లి సంప్రదించాలని సూచించారు. సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కష్ణవేణి, కేంద్రాల ప్రత్యేక అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

50 కేజీల బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ పట్టణంలోని సీతారంపురం కాలనీలోని 3వ వార్డుకు చెందిన సోమారపు సామ్రాజ్యం ఇటీవల మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు తమవంతు సహాయకర్ధంగా 50 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్,బోరా గంగయ్య,బల్లెం రవి, భయ్యా లింగయ్య,అనంతగిరి రవి,గడ్డం మల్సూర్, తగురు శీను, గోరే, అఫ్సర్, సర్వార్ జనక ముత్తయ్య గంగుల వెంకటేష్ ప్రమోద్ లెజెండ్ పరశురాములు ,యాకూబ్ పాషా, హన్మకొండ రంగన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం లోని సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జంగిటి శివుడు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పెన్సిల్లు పంపిణీ చేశారు. దీంతో పాటు ఉద్ధమారి నవీన అక్షర అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజన హాజరై అంగన్‌వాడీ పిల్లలకు అంగన్‌వాడీ టీచర్‌కు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్, అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

యాంటీ బయోటిక్ డోసులు వాడొద్దు : డాక్టర్ యమున

నవతెలంగాణ-మంగపేట



విచ్చల విడిగా యాంటీబయోటిక్ డోసులు వాడి ప్రజలు ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమునా అన్నారు. శుక్రవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సబ్ సెంటర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ క్యాంపెయిన్ పై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి యమునా మాట్లాడారు. ప్రజలు ఏ చిన్న ఇన్‌ఫెక్షన్ వచ్చిన యాంటీబయోటిక్‌లు వాడడం అలవాటుగా చేసుకున్నారని, ఇది మంచిది మంచిది కాదని తెలిపారు. అర్హులైన వైద్యుల సూచనల మేరకే యాంటీబయాటిక్ వినియోగం చేయాలని తెలిపారు. ప్రజలు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శైలజ ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయెద్దు

భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకి గురిచేయెద్దని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం కాటారం మండలంలోని రేగుల గూడెం, కొత్తపల్లి గ్రామాల్లో ఎఎంసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను రైతుల నుండి ఎఫ్ ఏ క్యూ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని ఆదేశించారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగ్ చేయబడిన రైస్ మిల్స్‌కు తక్షణమే తరలించాలని ఆదేశించారు. అధికారులు, కొనుగోలు. కేంద్రాల ఇన్‌చార్జ్‌లు ఈ సూచనలను పక్కాగా పాటించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్స్ నిర్వహణ, ట్రక్ షీట్స్, ప్యాడి క్లీనింగ్ యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



యాంటీ బయాటిక్స్ పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని ఎస్టీ బాలికల హాస్టల్‌లో విద్యార్థునులకు శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించి యాంటిబయాటిక్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత పాల్గొని మాట్లాడారు. అత్యవసరమైతే డాక్టర్ అనుమతి తప్పనిసరి అన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు, సీజనల్ వ్యాధులు, గురించి వివరించారు. అనంతరం అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశామన్నారు. హాస్టల్ వంటగది, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిణి, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత, వార్డెన్ సరిత, ఆశ వర్కర్స్ శైలజ, రుద్ర, మాధవి, ప్రేమలత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసిలు ఇప్పిస్తూ భరోసా కల్పిస్తున్నారు. కాటారం మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన పేస్తాం అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కు టుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దుద్దిళ్ల స్పందించి సిఎంఎఫ్ఆర్ ద్వారా ఒక్కొక్కరికి రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు.

డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభ

నవతెలంగాణ-చిట్యాల



డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని జిల్లా కో కన్వీనర్ తరాల రవీందర్ అన్నారు. శుక్రవారం చిట్యాల మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చిట్యాల మండలం నూతన కమిటీ ఎన్నిక మాజీ జెడ్పిటిసి, జిల్లా కో కన్వీనర్ తరాల రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పిసర సురేష్ చిట్యాల మండల కమిటీ కన్వీనర్‌గా ఎన్నికయ్యారు. బైరం రామకృష్ణ, అంకేశ్వర రాజు కంకణాల శంకం, మేదర్ స్వామి వెలుగొండ తిరుపతి ఎన్నికయ్యారు. వరం సమ్మయ్య మాట్లాడుతూ మాలల సింహ గర్జనను ప్రజలు మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చిట్యాల మాజీ జడ్పిటిసి ఓరం సమ్మయ్య, మాజీ సర్పంచ్ బైరం భద్రయ్య తదితరు పాల్గొన్నారు.

25న కళ్యాణానికి హాజరు కావాలి

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల ఆలయం శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం లో ఈనెల 25న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరుగుతుందని నిర్వా హకులు తెలిపారు. శుక్రవారం సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించి వారు మాట్లాడారు. సాయంత్రం 6 గంటలకు కళ్యాణం జరుగుతుందని, అనంత రం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 26న స్వామివారి కల్యా ణ ఉత్సాహ విగ్రహాల ఊరేగింపు ఉంటుందన్నారు. స్వామివారి కల్యాణ పత్రిక గణపురం గ్రామస్తులు అందరికీ డోర్ టు డోర్ ఇవ్వడం జరుగు తుందన్నారు. గ్రామస్తులుందరు కల్యాణాన్ని వీక్షించి మహా అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాల న్నారు.

సూరారం యువకుడికి ప్రశంసాపత్రం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలో సూరారం గ్రామ వాస్తవ్యులు బచ్చు శ్రీనివాస్ పుత్రుడు సాయికిరణ్ తెలంగాణ అకాడమీ నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఉత్తీర్ణత సాధించి ఏఆర్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. పోలీస్ శిక్షణలో ప్రత్యేకంగా ప్రతిభ కనపరిచి, విజయవంతంగా పూర్తిచేసుకున్నాడు. వికారాబాద్ జిల్లా పోలీస్ ఎస్పీ సాయి కిరణ్‌ను అభినందించారు. కాగా శుక్రవారం ఆయనకు సూరారం గ్రామ స్తులు శుభాకాంక్షలు తెలిపారు. డ్యూటీ లో కూడా ప్రతిభ కనబరిచి ఉన్నత అధికారుల నుండి అభినందనలు పొందాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

ఆన్లైన్ డాటా ఎంట్రీ పై శిక్షణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శుక్రవారం పలిమెల, మహదేవపూర్ మండలాల కంప్యూటర్ ఆపరేటర్లకు ఎన్యుమరేటర్‌లకు సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రం నిర్వహించారు. భూపాలపల్లి ఎంపీఎస్ఓ శివకృష్ణ పాల్గొని ఆన్లైన్ డాటా ఎంట్రీ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆపరేటర్ వారికి కేటాయించిన డాటా ఎంట్రీ సెంటర్లో ప్రతిరోజు సుమారు 25 సర్వే ఫారాలు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. డాటా నమోదు సమయంలో సంబంధిత ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎంపీఓ ప్రసాద్, పలిమెల మండల ఎంపీడీవో ఎన్ శ్రీనివాస్, తహసిల్దార్ ఎస్‌డి సర్వర్, సూపర్వైజర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి లేఖ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల అభివృద్ధిపై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు లేఖ రాసినట్లు నట్లు బీజెవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ తెలిపారు. నవంబర్ 11న నీతి అయోగ్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మీద రివ్యూ మీటింగ్ కొరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు మండల అభివృద్ధిపై మండల బీజేవైఎం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. దీంతో స్పందించిన బండి సంజయ్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. శుక్రవారం కలెక్టర్ రాహుల్ శర్మకు ఆ లేఖను అందించారు. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, ఓపెన్ కాస్ట్ 3 (ఓసి త్రీ) గణపురం మండలంలో ఉన్న ఇతర ప్రాంత వారిని పనిలోకి తీసుకోవడం వల్ల గణపురం మండల యువత నిరుద్యోగులుగా మారుతున్నారన్నారు. జెన్కో ఓసి త్రీ బాంబ్ బ్లాస్టల వల్ల కాలుష్యంతోపాటు ఇల్లు బీటలు వారుతున్నాయన్నారు. గణపురం మండలాన్ని ప్రభావిత ప్రాంతంగా గుర్తించాలని సిఎస్ఆర్ నిధులను ఘనపురం మండల అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని ఆ లేఖలో రాసినట్లు తెలిపారు బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి, బీజేపీ దళిత మోర్చ కన్వీనర్ దుప్పటి భద్రయ్య, మండల నాయకులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి జాతీయ మహాభలు

విజయవంతం చేయాలి : జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దళిత హక్కుల పోరాట సమితి రెండవ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవనంలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించి భద్రయ్య మాట్లాడారు. దేశవ్యాప్తంగా దళితులను ఆర్థికంగా, రాజకీయ, సామాజిక, కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయాలని అన్నారు. దళితుల అభివ ద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో 2025 జనవరి 5,6,7 తేదీల్లో హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్, పీక రవికాంత్, పొనగంటి లావణ్య,దొంతుల రవీందర్, పెద్దమాముల సంధ్య, లోక రాజబాబు, రక్షిత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ని మర్యాదపూర్వకంగా కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మెమోరండం అందించి తిరుపతి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాల లో కనీస మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంపౌండ్ వాల్ లేవని, కొన్ని పాఠశాలలకు గదుల కొరత ఉందని, గత ప్రభుత్వ హయంలో మన ఊరు మనబడి పథకంలో మంజూరైన పాఠశాలల పనులను మళ్లీ బడ్జెట్ విడుదల చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 317 జీవో మూలంగా నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలల సమస్యలతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ తిరుపతి, చిట్యాల మహాదేవపూర్ మండల బాధ్యులు ప్రభాకర్, మడక మధు, సీనియర్ నాయకులు సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఆలయంలో మంటలు

కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అంబటిపల్లి గ్రామంలో పురాతన అమరేశ్వర ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి ప్రమాదవశాత్తు మంటలు చిలరేగాయని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి శుక్రవారం వెల్లడించారు. అంబటిపల్లి గ్రామంలోని పురాతన అమరేశ్వర ఆలయంలో గురువారం కార్తీక మాసం సందర్భంగా పూజ నిర్వహించి హనుమాన్ విగ్రహానికి చందనం నూనె పూసి ఎండు కొడుకలలో నూనె పోసి దీపం వెలిగించారన్నారు. హనుమాన్ విగ్రహం పాదాల వద్ద పెట్టి వెళ్లడంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు వివరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కావద్దని దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఎస్పీ వెంట సిఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలికల వసతి గృహంలో ఇటీవల జరిగిన ఘటనపై బాధ్యులైన వారిపై చర్యలు తీ సుకోవాలని ఏబీవీపీ చిట్యాల కార్యదర్శి అభిజ్ఞగౌడ్, విద్యార్థి సంఘం నా యకులు డిమాండ్ చేశారు. ఘటన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇన్చార్జి ప్రిన్సిపాల్ బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. చర్యలు తీసుకోకపోవడంతో విద్యా ర్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అజయ్, రోహిత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక దీపోత్సవ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించుట నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇచ్చారు. అలాగే దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ అర్చకులు, సిబ్బంది అందజేయడం జరిగింది.



ఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరం

జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ప్రభుత్వం, గ్రేస్ స్వచ్ఛంధ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరంను జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి కె శిరీష తెలిపారు. శుక్రవారం జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శిరీష మాట్లాడుతూ రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో రాష్ట్రం లోనే మొట్టమొదటి సారిగా ములుగు జిల్లాలో ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉదయం 09గంటలకు మంత్రి సీతక్క, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ దివాకర, గ్రేస్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభిస్తారని తెలిపారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 24న ఆదివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ గిరిజన భవన్‌లో నిర్వహించే శిబిరానికి హాజరై ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



దరఖాస్తులను తిరస్కరించడం సరికాదు

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి

నవతెలంగాణ - ములుగు

క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను అకారణంగా ఎక్కువగా తిరస్కరించడం పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారి సుదర్శన్ రెడ్డికి శుక్రవారం వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంపై కూడాప్రధాన ఎన్నికల అధికారిని సంప్రదించి ఎమ్మెల్సీ ప్రచార విధి విధానాలు కోరగా ఉపాధ్యాయులు ఎవరూ అనధికారికంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని ఉపాధ్యాయేతరులు పాఠశాల విరామ సమయాల్లో ప్రచారం చేసుకోవాలని సూచించారు. అట్లాగే క్షేత్ర స్థాయిలో ప్రైవేట్ ఉద్యోగ అధ్యాపకుల ఓటర్ల నమోదు చేసుకున్నవారి దరఖాస్తులను కూడా పరిశీలించే విధంగా తగిన ఆదేశాలు జారీచేస్తామని ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారని డాక్టర్ వెంకటస్వామి తెలిపారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు

నవతెలంగాణ- ములుగు

ములుగు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు బల్గూరి సారయ్య ఇటీవలే ములుగు డిఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి పేరు మీద ఉన్న ప్రమాద భీమా ఇన్స్యూరెన్స్ క్లైమ్ ద్వారా వచ్చిన రూ.లక్ష చెక్కును వారి కుటుంబానికి ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, వైస్ చైర్మన్ మరి రాజు శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, డైరెక్టర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

ఐఎన్‌టియూసి ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కొంపెల్లి రాంబాబు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఐఎ న్టీయూసీ ములుగు జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంబాబు నాయనమ్మ ఇటీవల మృతిచెందగా శ్రీనివాస్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మాట్లాడారు. బాధిత కుటుంబనికి రూ.4000 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ గ్రామ కమిటి అధ్యక్షు లు అజ్మీర సమ్మయ, గ్రామ యూత్ అధ్యక్షులు అజ్మీరా అశోక్ కుమార్ గారు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మలోత్ కిషన్, కమలాకర్, సత్తిరెడ్డి, సురేష్, సదానందం, అమర్నాథ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



భద్రయ్య మరణం పార్టీకి తీరని లోటు

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు

నవతెలంగాణ -తాడ్వాయి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎనగంటి భద్రయ్య మరణం పార్టీకి తీరని లోటు అని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, ములుగు నియోజకవర్గం ఇన్‌చార్జీ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని నార్లపూర్ గ్రామంలోని మృతుడు ఎనగంటి భద్రయ్య కుటుంబాన్నీ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. భద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన ఎమార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జలప్రసాద్ తండ్రి దుర్గయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రదీప్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, భూక్య జంపయ్య, మాజీ సర్పంచులు గొంది శ్రీధర్, ఆలేటి ఇంద్రారెడ్డి, పత్తి గోపాల్ రెడ్డి, మేడారం రఫీ, మహిళా నాయకులు పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : బీఆర్ఎస్

నవతెలంగాణ-మంగపేట



పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ పోరిక గోవిందనాయక్‌తో కలిసి మండలంలోని కమలాపురం గ్రామానికి వచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మండల శాఖ ఉపాధ్యక్షుడు డాక్టర్ నాగపురి రాజేంద్రప్రసాద్ ప్రథమ వర్ధంతి వేడుకలకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు తాళ్లూరి సత్యనారాయణను, ఇటీవల అనారోగ్యంతో మరణించిన తుక్కాని వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడారు. పార్టీ నిర్మాణంలో మనుగడలో కార్యకర్తలే ప్రధమమని అలాంటి కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంది ఆదుకుంటామని తెలిపారు. వీరి వెంట పార్టీ నాయకులు భూక్య జంపన్న, కాకులమర్రి ప్రదీప్ రావు,కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, బీఆర్టీయూ ములుగు జిల్లా అధ్యక్షు డు ఎస్కె కుర్షన్ ఆలీ, ఏటూరునాగారం మండలం అధ్యక్షులు గడదాసు సునీల్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, రాంసాయం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పిఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, గండేపల్లి నర్స య్య, మంగపేట మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మం డల సోషల్ మీడియా ఇంచార్జి శ్రీహరి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు రవి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి



పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ మావోయిస్టులు గొడ్డలితో నరికి హత్య చేసిని విషయం తెలిసిందే. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పిట్టల రవి, ఏసి ఎల్ బి సంపత్‌రావు, టిఎన్‌జిఓ ఎస్ ప్రెసిడెంట్ పోలు రాజుతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం, పంచినామా నిర్వహించి దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పిట్టల రవి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఏజెన్సీ గ్రామాల్లో ఎన్నో సమస్యలతో ఉద్యోగ బాధ్యతలు చేస్తున్నారని అన్నారు. వారిని మావోయిస్టులు టార్గెట్ చేయడం సరైనది కాదన్నారు. వాజేడు మండలం పేరూరు పంచాయతీ కార్యదర్శి మృతి బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట కార్యదర్శుల సంఘం ప్రధాన కార్యదర్శి రబ్బాని, కోశాధికారి రంజిత్, వైస్ ప్రెసిడెంట్ సారయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మంగపేట



ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మం డలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలకు చెందీన లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల తొమ్మిది వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుల్లా తుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షులు సదయ్ హుస్సేన్,మండల సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బడిశా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు స్వామి



నవతెలంగాణ-రేగొండ

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాలస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎరుకల కులస్తులు ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తులు గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎరుకల కులస్తులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ లను నియమించాలని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి దాని ద్వారా ఎరుకల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శనివారం నవంబర్ 23, 2024



ఆశాల ద్వారా అందించాలని

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు

నవతెలంగాణ- ములుగు

నిర్ధారణైన బీపీ, షుగర్ రోగులకు మందుల ను పంపిణీ నీ ఆశాల ద్వారా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు తెలిపారు.ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి దేవనగర్, ములుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లను శుక్రవారం తనిఖీ చేశారు. బీపీ షుగర్ మూడవ విడత రిస్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని సిబ్బందికి చెప్పారు. రోగులకు మందుల పంపిణీ ఆశాల ద్వారా అందించాలని తెలిపారు. సాధారణ కాన్పుల ప్రయోజనాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నే ప్రసూతి చేసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఆరోగ్యం మందిర్ లలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్. రణధీర్ ఇన్చార్జ్ మీడియా ఆఫీసర్ సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర? సంపత్ రావు ఆరోగ్య విస్తరణ అధికారి. సురేష్ బాబు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని పొట్లాపూర్, చింతకుంట జంగాలపల్లి గ్రామాలలో మరణించిన కాడబోయిన అనూష, చెంచులక్ష్మి, పెండెకట్ల రాజ్ కుమార్ మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గొకలమర్రి లక్ష్మణ్ రావు శుక్రవారం పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, కాకులమర్రి ప్రదీప్ రావు గారు భుక్య మురళి, మహేష్ నాయక్, ఆది రెడ్డి, మోహన్, సత్యనారాయణ రావు బుల్లెట్ ఒడల్ చిట్టి బాబు, గద్దమీది భాస్కర్, నేరెళ్ల శంకర్, కవ్వంపల్లి బాబు, మాజీ సర్పంచ్ సాంబయ్య, కోరి, ఉమా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జి అదనపు కలెక్టర్ పరామర్శ

నవతెలంగాణ -ములుగు

వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఊకే రమేష్ (36) మృతిచెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశానుసారం ఇంచార్జి అదనపు కలెక్టర్ ఎం సంపత్ రావు, ఎటూర్ నాగారం సామాజిక వైద్యశాల మార్చురి వద్ద మృతుల కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఊకే రమేష్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున పొందాల్సిన లబ్ధిని సకాలంలో అందజేస్తామని తెలిపారు.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు

జిల్లా కలెక్టర్ దివాకర



నవతెలంగాణ- ములుగు

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖరీఫ్ 2024 25 సీజన్లో ధాన్యం కొనుగోలు పై కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సలహాలు సూచనలు జారీ చేశారు. వ్యవసాయశాఖ అధికారులు, వారి సిబ్బంది ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో, లేదో పరిశీలించిన తర్వాత మాత్రమే రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యం కొనేలా చూడాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో అధికారులు ఏమైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే అట్టిధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లేదంటే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్య తీసుకోవటం తో పాటు, అట్టి కేంద్రంను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాంపతి, డిసిఒ సర్దార్‌సింగ్, జీసిసి డీఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిని తేజోవతి, వ్యవసాయశాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ప్రకటనతో స్పందించిన అధికారులు

అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు మోక్షం

మండల కార్యదర్శి జన్ను దేవేందర్



నవతెలంగాణ- ములుగు

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవనం శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని గత వారంలో ఇచ్చిన పత్రిక ప్రకటన ద్వారా అధికారులు స్పందించడం జరిగిందని కేవీపీఎస్ మండల కార్యదర్శి జన్ను జన్ను దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవనంను పదేళ్ళగా మూసి వేయడం వల్ల మొత్తం చెట్లు చెదారం పిచ్చి మొక్కలు పెరిగాయని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. గత వారం తాము పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకుపోయామని అన్నారు. శుక్రవారం అధికారులు స్పందించి ఎంపీడీవోని పంపించి అంబేద్కర్ భవనం పరిశీలించారన్నారు. త్వరలోనే ఆయా పరిసరాలను శుభ్రం చేసి భవనానికి రంగులు అద్ది విద్యుత్ సౌకర్యం కల్పించి భవనాన్ని వినియోగంలోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు కెవిపిఎస్ నాయకులు లాతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను రవి, ఒరుగంటి అనిల్, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేసే ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

మావోయిస్టుల దుశ్చర్యలను ఉపేక్షించేది లేదు

జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్

నవతెలంగాణ - ములుగు



మావోయిస్టుల దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదనీ, అమాయకులైన ఇద్దరు ఆదివాసీ యువకులకు ఇనార్మేర్ ముద్ర వేసి మావోయిస్ట్ లు హత్య చేయడం వారి ఉనికి కోసమేనని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. శుక్రవారం ఆదివాసి యువకుల జంట హత్యలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టులు ఇంకా కాలం చెల్లిన సిద్ధాంతలతో తెలంగాణలో తాము కోల్పోయిన ఉనికిని చాటుకోవడానికి యత్నిస్తున్నారని అన్నారు. గత కొద్ది కాలం నుండి ఛత్తీస్‌ఘడ్, ములుగు జిల్లా సరిహద్దు కర్రె గుట్ట అటవీ ప్రాంతాన్ని గెరిల్లా బేస్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగానే వరుస అఘాయిత్యాలకూ పాల్పడుతు న్నట్లు చెప్పారు. ములుగు జిల్లా వాజెడు మండలం మారు మూల అటవీ గ్రామమైన పెనుగోలులో కనీస వసతులు లేకున్నా అటవీ మార్గంలో రోజుకు 18 కిలోమీటర్లు నడిచి పట్టుదలతో చదివి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికై న ఉయిక రమేష్ మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదని, అటవీ ఉత్పత్తుల సేకరణ మీద ఆధారపడి జీవనం కొనసాగించే ఉయిక అర్జున్ ను మావోయిస్టు పార్టీలో చేరమని ఒత్తిడికి గురిచేశారన్నారు. విరిద్దరూ మావోయిస్టుల వేధింపులతో స్వగ్రామం పెనుగోలు వదిలి, పెనుగోలు కాలనీ లో ఉంటున్నా, కేవలం పార్టీకి సహ కరించడం లేదనే కారణంతో పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చారన్నారు. ములుగు జిల్లాలో ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. అడవుల్లోకి వెళ్లకుండా మందుపాత రలు అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారన్నారు. దీనిలో భాగంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలం జగన్నా ధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల యేసు కట్టెలు కొట్టుకొని జీవనం సాగించేవాడని, మావోయిస్ట్ లు ఆదివాసీ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అమర్చిన మందు పాతర పేలి దుర్మరణం చెందారని గుర్తు చేశారు. ఇలా అనేక ఘటనలకు పాల్పడినట్టు చెప్పారు. కర్రెగుట్ట పై అమర్చిన ప్రేషర్ మైన్స్ ని జిల్లా పోలీసులు తొలగించారని, వాటిని అమరచిన వెంకటాపురం వాజెడు ఏరియా దళ డిప్యూటీ కమాండర్ రీతతో పాటు కొంత మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగిం దన్నారు. ఆదివాసీల హక్కులను హరిస్తూ వారిపై జరుగుతున్న వరుస సంఘటనలపై పౌర హక్కుల సంఘాలు వెంటనే స్పందించాలని తెలియజేశారు. ఆదివాసీ ప్రజల హక్కుల రక్షణకై మరింతగా కృషిచేస్తామని ఎస్పి తెలిపారు.

ఓటు నమోదు చేయించుకోవాలి

తాసిల్దార్ హేమ

నవతెలంగాణ- చిట్యాల

18 సంవత్సరాల నిండిన ప్రతి యువతి యువకులు ఓటు నమోదు చేయించుకో వాలని తాసిల్దార్ హేమ అన్నారు. శుక్రవా రం మండలంలోని స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో భాగంగా ఈనెల 23 , 24 తేదీలలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. 1.1.2025 నాటికి18 సంవత్సరములు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు కొరకు గ్రామ పోలింగ్ కేంద్రాల వద్ద అందు బాటులో ఉన్న బీఎల్ఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓటర్ గుర్తింపు కార్డ్ యందు ఏదైనా సవరణ కొరకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు నేతకానీ ఆత్మ గౌరవ సభ

నవతెలంగాణ-మహదేవపూర్

మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల వైశ్య భవన్ లో నేతకానీ మహర్ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో నేడు నేతకానీ ఆత్మ గౌర వ సభ ఉంటుందని నేతకానీ కుల హక్కుల పరిరక్షణ సమితి మహదేవపూర్ మండల యూత్ అధ్యక్షులు కొండగొర్ల సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంద రూ పాల్గొని విజయవంతం చేయాలని కో రారు.